

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 20 | డిసెంబర్ | 2025 | పేజీలు : 20


22న గ్రామ పంచాయతీ పాలక మండళ్ల ప్రమాణం

వేద పండితులను ఆశ్రయిస్తున్న సర్పంచ్ లు

ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్న సర్పంచ్ లు



# ప్రమాణ స్వీకార ముహూర్తం ఖరారు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 19, మేజర్ న్యూస్, నూతనంగా గెలుపొందిన సర్పంచ్ ల ప్రమాణ స్వీకార ముహూర్తం ఖరారు అయింది. ఈ నెల 22 న గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గాల ప్రమాణ స్వీకారం , తొలి సమావేశం నిర్వహించాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణ ఉపాధి శాఖ కమిషనర్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు గ్రామ పంచాయతీ పాలక వర్గాల ప్రమాణ స్వీకారం , తొలి సమావేశం కోసం ఎంపిడివోలు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు ఏర్పాట్లలో నిమగ్నమ య్యారు. పంచాయతీ కార్యాలయాలకు రంగులు అద్దడం, నూతన పర్నిచర్ కొనుగోళ్లు, ఇతరత్రా ఏర్పాట్ల పై దృష్టి సారించారు. మరో వైపు విజయం సాధించిన సర్పంచ్ లు ప్రమాణ స్వీకారం, తొలి సమావేశాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ప్రభుత్వ సలహాదారులు, ఇతర మిగతా 2లో..

## తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి అండగా ప్రభుత్వం

మొంథా తుఫాను బాధితులకు ఆర్థిక సహాయం,సన్న బియ్యం పంపిణీ చేసిన అటవీ దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

కరకట్ట నిర్మాణంతో వరద ముంపు నివారణ

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క



ఏటూరునాగారం డిసెంబర్ 19 (మేజర్ న్యూస్ సూర్య): ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని, భూటారం గ్రామ సమీపంలోని జంపన్న వాగు కరకట్ట నిర్మాణంతో వరద ముంపు నుంచి నివారణ లభిస్తుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి మిగతా 2లో..

## కాకతీయ యూనివర్సిటీ ప్రాజెక్టుల గడువు పెంచాలి

కేంద్ర విద్యాశాఖ మంత్రి కి వినతి పత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



7 లో

## మొబైల్ యాప్ ద్వారానే యూరియా బుకింగ్

జనగామ జిల్లాతో సహా తొమ్మిది జిల్లాల్లో తొలి విడతగా నేటి నుండి అమలు

8 లో



## ప్రమాణ స్వీకార ముహూర్తం ఖరారు

మొదటి పేజీ తరువాయి..

ప్రజాప్రతినిధులకు అహ్వానాలు పంపుతున్నారు. అయితే మొదట 20వ తేదిన ఖరారు చేసినప్పటికి సరైన ముహూర్తాలు లేవనే విజ్ఞప్తుల మేరకు 22 కు ప్రభుత్వం వాయిదా వేసింది. ఈ సమావేశాలతో గ్రామాల్లో నూతన పాలక వర్గాల పాలన అధికారికంగా ప్రారంభం కానుంది.

### వేద పండితులను ఆశ్రయిస్తున్న సర్పంచ్ లు...

ఈ నెల 22 వ తేదిన ప్రమాణ స్వీకారం, సమావేశం నిర్వహించాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణ ఉపాధి శాఖ కమిషనర్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, వార్డు సభ్యులు వేద పండితులను ఆశ్రయిస్తున్నారు. శుభ ముహూర్తాల పై ఆరా తీస్తున్నారు. ప్రమాణ స్వీకారం ఏ సమయంలో చేయాలి, ఏ రోజు తమ కు అనుకూలంగా ఉందో , గ్రామ పంచాయతీ కార్యాలయంలో చాంబర్ ఏ దిశగా కూర్చొవాలి వాస్తు పరంగా ఏమైనా సరిదిద్దుకోవాలా అనే విషయాల పై కూడా సలహాలు తీసుకుంటున్నారు. రాబోయే పదేళ్ల ప్రశాతంగా, అభివృద్ధి పథంలో సాగాలన్న అక్షాంక్షతో ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది



వరంగల్ ,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ నగరంలో మోంథా తుఫాను బాధితులకు రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ, శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి శుక్రవారం ఆర్థిక సహాయం,సన్న బియ్యం పంపిణీ చేశారు. మొంథా తుఫాను వల్ల నష్టపోయిన వరంగల్ నగరంలోని లోతట్టు ప్రాంతాల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించుటకు ఒక్కొక్క కుటుంబానికి 15 వేల నగదు తో పాటు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున 1620 హౌసెస్ కి 293.40 క్వింటాళ్ల సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. నష్టపోయిన ఒక్కొక్క కుటుంబాలకు 15 వేల రూపాయలను వారి వ్యక్తిగత ఖాతా ద్వారా జమ చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, వారు పేర్కొన్నారు. ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు అండగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, తహసిల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ కార్పొరేటర్లు చింతాకుల అనిల్, పల్లం పద్మ రవి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ఏటూరునాగారం మండలం భూటారం గ్రామంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి నీటిపారుదల ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 500 మీటర్ల పొడవు తో 195.00 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న జంపన్న వాగు కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాటను హామీలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని, భూటారం గ్రామానికి సమీప జంపన్న వాగు నుంచి తరచూ వరద ముంపు ఉండేదని గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 1 కోటి 95 లక్షల రూపాయల నిధులతో 500 మీటర్ల పొడవుతో కరకట్ట నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. కరకట్ట నిర్మాణంతో గ్రామానికి వరద ముంపు నుంచి విముక్తి కలుగుతుందని, నాణ్యత ప్రమాణాలను అత్యంత పటిష్టంగా కరకట్ట నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలు, యువకులు సలహాలు సూచనలు అందిస్తూ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించారు. మంగపేట మండలంలో 100 కోట్ల రూపాయల నిధులతో నూతన



టెక్నాలజీ ఉపయోగించి కరకట్ట నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.గ్రామాలను అభివృద్ధి చేయాలనే ముఖ్య లక్ష్యంతో ప్రభుత్వం అనేక



పథకాలను అవలంబిస్తుందని స్థానికంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే యువకులు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూటారం ప్రజల వరద ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం అనేక విధాలుగా ఆలోచించడం జరిగిందని ప్రజలకు మేలు జరిగే విధంగా గ్రామాన్ని వేరే ప్రాంతానికి తరలించాల్సి వస్తుందా లేక ప్రత్యామ్నాయంగా ఇతర ఆలోచనలు చేసినపుడు గ్రామ సమీప జంపన్న వాగు వరద ఉధృతికి తగ్గట్టుగా కరకట్ట నిర్మాణం చేయాలని దానికోసం గ్రామస్తుల సలహాలు సూచనలు మేరకు 500 మీటర్ల పొడవుతో కరకట్ట నిర్మాణం చేయాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ ఎస్సీ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఏజెన్సీలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### మంత్రి సీతక్క

తాడ్వాయి డిసెంబర్ 19మేజర్ న్యూస్ సూర్య : ఏజెన్సీ ప్రాంతంలో పర్యట అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం సాయంత్రం తాడ్వాయి మండల కేంద్రంలోని మేడారం జంక్షన్ లో అభివృద్ధి సుందరీకరణలో భాగంగా ఆదివాసీ మహిళల నృత్యాల విగ్రహాలు, ఆదివాసీలు ఉపయోగించిన బాణం విగ్రహాలను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ వారి ఆధ్వర్యంలో సుమారు 38 లక్షలతో నిర్మించిన విగ్రహాలను మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తాడ్వాయి నుండి మేడారం వెళ్ళే జంక్షన్ లో ఆదివాసీల నృత్యాలకు సంబంధించిన విగ్ర





హాలు, బాణాల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో కూడా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని విద్యార్థి నీలు ఉన్నత లక్ష్యాలతో ఉన్నత చదువులు చదివి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.బాలికలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని కోరారు.తమ తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల కలలను నెరవేర్చి,తాము అనుకున్న నైపుణ్యాలతో ప్రావీణ్యం పొంది అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య జిల్లా అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాప్ తో ఎరువుల బుకింగ్



**బుక్ చేసిన 24 గంటల్లో రైతులకు అందుబాటులో ఎరువులు**

**ఏటూర్ నాగారం ఏడిఏ వ్యవసాయ అధికారిఆధ్వర్యంలో**

**మండల వ్యవసాయ అధికారి - నవీన్**

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్ : రైతులకు సకాలంలో ఎరువులు అందించడంతో పాటు విక్రయ కేంద్రాల వద్ద రద్దీ తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం మొబైల్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ చేపడుతోందని ఏటూర్ నాగారం ఏడిఏఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి నవీన్ తెలిపారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలో వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించిన ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.యాప్ ద్వారా పట్టాదారు పాస్ బుక్ కలిగిన రైతులు పాస్ బుక్ నంబర్ తో,పట్టా లేని రైతులు ఆధార్ నంబర్ నమోదు చేసుకోవాలని సూచించారు.కౌలు రైతులు భూ యజమాని అనుమతితో ఓటీపీ ధృవీకరణ అనంతరం ఎరువులు బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు దశల వారీగా పంపిణీ చేస్తామని,రైతులకు అవసరం మేరకు యాప్ స్వయంగా లెక్కిస్తుందని తెలిపారు.ఒక విడత తీసుకున్న అనంతరం మరో స్లాట్ 15 రోజుల వ్యవధి ఉంటుందని,బుక్ చేసిన 24 గంటలలోపు సంబంధిత డీలర్ వద్ద ఎరువులు తీసుకోవాలని,లేనిపక్షంలో బుకింగ్ రద్దు అవుతుందని అన్నారు.కార్యక్రమంలో వెంకటాపురం మండల ఏవో నవీన్, ఫర్టిలైజర్ షాప్ యజమానులు,రైతులు పాల్గొన్నారు.

# అధికారులపై చర్యలు తీసుకోవాలి

## ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ డిమాండ్

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య):మండలంలోని తాటికొండ గ్రామంలోని మహోదయ గ్రామైక్య సంఘంలో చాడ సునితపై నిరదారమైన ఆరోపణలు చేసిన అధికారుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారంవరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్ సెంట్రల్ జోన్ దార కవితను కలసి పిర్యాదు చేయడం జరిగింది. ముందుగా వరంగల్ సిపి ని కలువగా సెంట్రల్ జోనల్ డిసిపిని ఎంక్వయిరీ చేయాలని సీపీ ఆదేశించారు. అదేవిధంగా డిసిపి ఆదేశం మేరకు కలిసి మహోదయ గ్రామైక్య సంఘం తాటికొండ ఆడిట్ వివరాలు బ్యాంక్ స్టేట్మెంట్స్, రికారడ్స్ అన్ని డిసిపి సమర్పించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. దళిత మాదిగ మహిళ అని కుల వివక్షతతో చాడ సునీత పై నిరాదరమైన అవినీతి ఆరోపణ చేసి అన్యాయంగా విధుల నుంచి తొలగించి ఆమెను అవమాన భారానికి గురిచేసిన అధికారులు 1)అప్పటి జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్య, 2)వెలుగు పీడి గూడూర్ రాంరెడ్డి, 3)ఐకేపీ ఏపీడి నూరుద్దీన్, 4) అడిషనల్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ అహ్మద్ అన్సరి,5)ఐకేపీ ఎపీఎం మామిడిముక్కుల కవిత, 6)ఐకేపీ ఐబీ డిపిఎం సమ్మక్క,7)డిపిఎం ఫైనాన్స్ డిఆర్డీవో వరలక్ష్మి, 8) ఎుఖ్బడిఆర్డీవో,సీబీవో ఆడిటర్ గోవర్ధన్ రెడ్డి,9) శ్రీనిది ఆర్ఎం,డిఆర్డీవో పూర్ణచందర్10) సీబీవో ఆడిటర్, మారపాక ఆనందం,11) తరిగొప్పుల మండల్ సీసీ, డిఆర్డీవో బానోత్. రాములు,12) జనగామ డిఆర్డీవో,సీబీవో ఆడిటర్ ఎలెందర్ లపైన స్టేషన్ ఘనపూర్ పోలీసు స్టేషన్ ల క్రైమ్ నెం 361/2024,అండర్




సెక్షన్.167,177,182,506,509 ఐపీసీ 175(3) బిఎన్ఎస్ఎస్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది. వారిని వెంటనే అరెస్ట్ చేయాలనీ జనగామ డిసిపికి వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. కాలయాపన చేస్తే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ నేత, దళిత రత్న అవార్డు గ్రహీత మంద కుమార్ మాదిగ,ఎమ్మెస్పీ రాష్ట్ర నేత పుట్ట రవి మాదిగ,ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయం ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ పాల్గోన్నారు.

# కోటగుళ్ళు దేవాలయానికి రూ.16 వేలతో గంట బహూకరణ

గణపురం రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ దేవాలయానికి ములుగు వెంకటాపూర్ కు చెందిన తౌటు రెడ్డి స్వర్ణలత భాస్కర్ రెడ్డి దంపతులు రూ .16 వేలతో 11 కిలోల గంటను సోమవారం బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్ళు దేవాలయానికి గంటను బహూకరించిన తౌటు రెడ్డి స్వర్ణలత భాస్కర్ రెడ్డి దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన




గీసుగొండ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): సైబర్ నేరాలపై విద్యార్థులు అవ గాహన కలిగి ఉండాలని గీసుగొండ ఎస్ఐ కునుసోతు కుమార్ అన్నారు.ఆదర్శ గ్రామం గంగదేవి పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐమాట్లా డుతూ.. మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతు న్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు.విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. విశృంకల పాశావికమైన ఆలోచనల విధానాల వలన ఇటువంటివి చోటు చేసుకుంటున్నాయని,వీటి కట్టడికి చట్టాల ద్వారానే కాక మానవుల మనస్సుల్లో మార్పు జరుగుతుందని అన్నారు. సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ,విద్యార్థులు పాల్గొన్నారు

## నేతాజీ సర్వీస్ టీమ్ చేయూత



గీసుగొండ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన కోల ఆగయ్య కూతురు నాగమణి పుట్టుకతోనే వికలాంగురాలు..నడవలేని పరిస్థితి ఉండటంతో నేతాజీ సర్వీస్ టీమ్ ముందుకొచ్చింది.నాగమణి పరిస్థితి తెలుసుకున్న నేతాజీ సర్వీస్ టీమ్ ఆగయ్య కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచారు.నాగ మణికి వీల్ చైర్ ను,గ్రామ సర్పంచ్ బొడ కుంట్ల మానస ప్రకాష్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా నేతాజీ సర్వీస్ టీమ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బరుపటి అనిల్,చెల్పూరి హరీష్, మండ సాయి,కిరణ్,వార్డు సభ్యులు.. అనిల్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లేబర్ కోర్ట్ లో లీగల్ ఎయిడ్ క్లినిక్

**ప్రారంభించిన ప్రధాన న్యాయమూర్తి పట్టాభి రామారావు**




వరంగల్ లీగల్: డిసెంబర్ 19: మేజర్ న్యూస్ (సూర్య)తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్స్ నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007 నిర్వహణలో భాగంగా ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ సహా లేబర్ కోర్టులో హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ కె. పట్టాభి రామరావు శుక్రవారం లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభించారు. ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ లో ప్రతి శుక్రవారం ఒక పారా లీగల్ వాలంటీర్, ఒక లీగల్ ఎయిడ్ ఉంటారని, వారి ద్వారా సలహాలు, సూచనలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి న్యాయ సేవా సంస్థ కార్యదర్శి జి. రామలింగం, లేబర్ కోర్ట్ సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై మండల స్థాయి సమావేశాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: యూరియా బుకింగ్ యా ప్ వినియోగం పై ప్రతి మండలంలో మండల స్థాయి సమన్వయ సమా వేశాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్షేత్ర స్థాయి లో యూరియా బుకింగ్ యాప్ పైన తీసుకోవలిసిన చర్యల గురించి సంబంధిత అధికారుల తో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గూగుల్ మీటింగ్ ద్వారా సమీక్షించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూమండల స్థాయి సమావేశాలకు తహసీల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి తప్పని సరిగా హాజరై సమన్వయంతో పని చేయాలని సూచించారు. అదేవిధంగా,ప్రతి యూరియా విక్రయ కేంద్రానికి ఒక వ్యవసాయ శాఖ అధికారిని ట్యాగ్ చేయాలని, యాప్ ప్రారంభ దశలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలు రైతుల సందేహాలు మరియు డీలర్ల ఇబ్బందులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో రైతులకు యూరియా బుకింగ్ యాప్పై విస్తృత అవగాహన కల్పించాలని, రైతులు యాప్ను పూర్తిగా అలవాటు చేసుకునే వరకు నిరంతరం మార్గనిర్దేశం చేయాలన్నారు. యూరియా బుకింగ్ యాప్ అమలుతో యూరియా పంపిణీలో పారదర్శకత పెరిగి, దుర్వినియోగానికి అడ్డుకట్ట పడుతుందని తెలిపారు. రైతులకు సమయానికి యూరియా అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈజీఎస్ ద్వారా చెల్లింపులకు సంబందించిగ్రౌండింగ్ అయిన అన్ని ఇందిరమ్మ ఇళ్లకు చెల్లింపుల కోసం మంజూరు పొందాలని,పరిపాలన అనుమతులు తీసుకున్న తర్వాత వాటికి మస్టర్లు రూపొందించి 90 రోజుల కు గాను ఈజీఎస్ చెల్లింపులు ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలన్నారు.ప్రారంభం కాని ఇందిరమ్మ ఇళ్లను మళ్లీ పరిశీలించాలన్నారు. అర్హత గల ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు వెంటనే ఇసుక కూపన్లు జారీ చేయాలని పేర్కొన్నారు. గూగుల్ మీటింగ్ లో అదనపు కలెక్టర్ లు ఆర్డిఓ లు, తహసీల్దార్ లు,ఎంపీడీఓలు, పిడి హౌసింగ్,మండల స్పెషల్ ఆఫీసర్స్, ఎం ఏ ఓలు పాల్గొన్నారు.

## కరెంట్ ప్రమాదంలో పత్తి దగ్ధం



చిట్యాల డిసెంబర్ 19 మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తు ఇంటిలో విద్యుదాఘాతం మంటలు చెలరేగి ఇంట్లో ఉన్న పత్తి దహనమైన ఘటన శుక్రవారం మండలంలోని ఎలేటి రామయ్యపల్లి లో జరిగింది. ఏలేటి రామయ్యపల్లి కి చెందిన రైతు పల్లెవేన రమేష్ తన కూతురు ను గురువారం సాయంత్రం ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో శుక్రవారం తెల్లవారు జామున గృహ విద్యుత్తు వైరు ప్రమాద వశాత్తు మంటలు లేచి ఇంటి వరండాలో ఉన్న ఐదు క్వింటాల పత్తి నాలుగు బస్తాల వడ్లు దగ్ధమైనాయి. ఈ ఘటనలో రూ. 50 వేల నష్టం జరిగినట్లు బాధిత రైతు రమేష్ తెలిపారు. సంఘటన స్థలాన్ని స్థానిక సర్పంచ్ కొడారీ అశోక్ సందర్శించి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం సహాయం అందించేలా కృషి చేస్తామన్నారు.

# డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్స్సైజ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ వీడియో సమావేశం ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 19 (మేజర్ న్యూస్): డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్స్సైజ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో ఎన్డిఎంఏ అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు వీడియో సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ లు, అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా






సిఎస్., ఎన్డిఎంఏ అధికారులు జిల్లాలలో వరదలు, పరిశ్రమల ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించాల్సిన తీరుపై ముందస్తుగా జిల్లాలలో మాక్ ఎక్స్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సీఎస్ కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ తరచూ వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ఆకస్మికంగా తక్కువ సమయం లో కురిసే భారీ వర్షాలతో వచ్చే వరదల వల్ల అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నా యని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు మెరుగైన పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికా బద్ధంగా సిద్ధం కావాలని అన్నారు. పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో పాటించాల్సిన పద్ధతుల ఎస్.ఓ.పి. తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి పరిశ్రమ నందు డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్స్సైజ్ నిర్వహించేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, వ్యవసాయ, పశు వైద్య, ఫైర్, పరిశ్రమలు, విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విపత్తుల నిర్వహణ మాక్ ఎక్స్సైజ్లకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై ఎన్డిఎంఏ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సమావేశం




మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి డిసెంబర్ 19,మెజర్ న్యూస్ (సూర్య): వరదలు, పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధించి జిల్లాల్లో డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్స్సైజ్లు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్డిఎంఏ) ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, ఎన్డిఎంఏ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులకు వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్ లతో కలిసి ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మరియు ఎన్డిఎంఏ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలలో వరదలు లేదా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం వేగంగా, సమన్వ యంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి జిల్లాలో విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్స్సైజ్లు నిర్వహించి, అందుకు





అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ ఇటీవల వాతావరణ మార్పుల కారణంగా తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసి ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయని, వీటి వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు సకాలంలో సహాయం, పునరావాసం, పునరు ద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్.ఓ.పి.) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి పరిశ్రమలో డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు.వరదలు సంభవించినప్పుడు జిల్లాలో ముందస్తు మరియు తక్షణ చర్యలు, వరదల అంచనాల విధానం, ముందస్తు హెచ్చరికల జారీ, కంట్రోల్ రూమ్ల ఏర్పాటు, పునరావాస కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంతాలలో శాశ్వత పరిష్కారానికి పటిష్టమైన ప్రణాళిక చర్యలని చేపట్టాలని అన్నారు.అనంతరం కలెక్టర్ అధికారులకు జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమలలో సంభవించే భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా మాక్ ఎక్స్సైజ్ నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డి.ఎస్పీ తిరుపతి రావు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి , ఆర్.అండ్ బి ఈ ఈ భీములా నాయక్, సిపిఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అప్రమత్తత ఎంతో అవసరం




భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 19 మేజర్ న్యూస్: ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించ వచ్చని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ డ్రిల్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల సమయంలో తీసుక్కవాల్సిన చర్యలపై సిఎస్ రామకృష్ణ రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి)అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు తగ్గించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని స్పష్టంచేశారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలు గుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని సూచించారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాలపై వాస్తవ సమాచారం ప్రజలకు చేరవేయాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవస రమైన సేవలకు టోల్ ఫ్రీ నంబర్ల ఏర్పాటు ద్వారా సమాచారం ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రం లోని ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సహకారం అంది స్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు

### అప్రమత్తతో ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు
### వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



వినియోగించు కోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవిం చకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాల్లో విపత్తుల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్నివేళలా సిద్ధంగా ఉందని అన్నారు. ఈ నెల 22 న విపత్తు నిర్వహణపై మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ప్రజలకు విపత్తుల సమయంలో రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాలు కల్పిస్తామని తెలిపారు.గత వర్షాకాలం జిల్లాలో కురిసిన వర్షా లకు సంభవించిన వరదలు వల్ల తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితా లను ఇచ్చాయని తెలిపారు. అప్రమత్తత, ముందస్తు ప్రణాళికలు, విపత్తుల అంచనా, ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాల సమన్వయ చర్యలు, అధికార యంత్రాంగం, ప్రజల సహకారంతో ఎటువంటి నష్టాలు లేకుండా వరదలను ఎదుర్కొన్నామని వివరించారు. మున్ముందు కూడా ఎటువంటి నష్టాలు కలుగకుండా సన్నద్ధంగా ఉంటామని అన్నారు.ప్రజలకు విపత్తుల సమయం లో రక్షణపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్ లో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ నరేష్, ఆర్డీవో రవి, ఫైర్ అధికారి శ్రీనివాస్, లైన్ డిపార్ట్ మెంట్ అధికా రులు, మున్సిపల్ కమిషనర్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో మంత్రి కొండా సురేఖ ఆకస్మిక తనిఖీ





వరంగల్, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ నగరంలోని బీఆర్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందుతున్న పోషకాహారం, పిల్లల హాజరు, శుభ్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను మంత్రి నిశితంగా పరిశీలించారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు సమర్ధవంతంగా అమలవ్వాలని ఆదేశించారు.

# ధర్మ ప్రచారం ద్వార ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 19 మేజర్ న్యూస్:ధర్మ ప్రచారం ద్వార ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లి విరుస్తుందనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ధర్మ ప్రచారంలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న సందర్భంగా మొట్టమొదటిసారిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు విచ్చేసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ధర్మ ప్రచార రథానికి ఐ.డి.ఓ.సి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఘన స్వాగతం పలికి శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. రథం ముందు కొబ్బరికాయ కొట్టి ధర్మ ప్రచారాన్ని ప్రారంభించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ రామాలయంలో నిర్వహించే శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మ ప్రచారంలో భాగంగా శ్రీ యాదాద్రి లక్ష్మీ

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
### శ్రీలక్ష్మీనరసింహస్వామి ధర్మ ప్రచార రథానికి ఘన స్వాగతం



నరసింహ స్వామి రథం మొట్ట మొదటి సారి భూపాలపల్లి జిల్లాకు రావడం చాలా సంతోషమైన విషయమని ధర్మ ప్రచారం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రవి, కార్యాలయ ఏ.వో మురళీధర్ రావు, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి



తదితరులు పాల్గొన్నారు.



# ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



## జాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమం


## జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు

## జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంజాతీయ లెప్రసీ నిర్మూలన కార్యక్రమం జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ ఆదేశాలతో శుక్రవారంఇంటింటి సర్వే ఈ నెల 18వ తారీకు నుండి 31 వ తారీకు వరకు గ్రామాలలో సర్వే నిర్వహించడం జరుగుతుంది వ్యాధి లక్షణాలు. శారీరంపై పాలిపోయిన ఎర్ర రంగు గల. స్పర్శ లేని మచ్చలు. ముఖముపై రాసినట్లు మెరుస్తూ ఉండటం గోధుమ రంగు లేని మచ్చలు ఉన్నట్లయితే కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తించబడతా యని. అది వంశపారం ఆర్యం కాదని చికిత్స చేయించుకుంటే అంగవైకల్యం రాకుండా నిరోధించవచ్చు న్నారు. సబ్ సెంటర్ పరిధిలోగల గ్రామాలలో ఫ్రైడే ఫ్రైడే క్రమం వారానికి రెండు రోజులు శుక్రవారం మంగళవారం గ్రామాలలో గ్రామస్తులకు పరిశుభ్రంగా ఉంచుకోవాలి నీటి డ్రమ్ములపై మూతలు ఉంచాలని నిలువ నీటిని పార పోయడం జరిగింది శీతాకాలపు వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని వైద్య సిబ్బంది తెలియపరచడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్నవారు. పి హెచ్ ఎన్ ఏకమ్మ. హెచ్ ఓ కోటిరెడ్డి. ఏఎన్ఎం హెల్త్ అసిస్టెంట్స్ పాల్గొనడం జరిగింది.









## మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్ గా షేక్ షర్ఫుద్దీన్ ,(సన్నీ)



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లావెంకటాపురం మండలం కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ జరిగిన ఎన్నికల్లో ఉప సర్పంచ్ గా ఎన్నికైనటువంటి షేక్ షర్ఫుద్దీన్ ,(సన్నీ) నీ ముస్లిం సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా సయ్యద్ అన్వర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ ముస్లిం సమాజానికి మంచి పేరు తేవాలని గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామ సమస్యలు పరిష్కారానికి ముందుండి నడిపించాలని కోరడం జరిగింది ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. తమ గెలుపు కోసం అహర్నిశలు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు స్నేహితులకు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా షేక్ షర్ఫుద్దీన్ ,(సన్నీ) అన్నారుఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు. మహమ్మద్ ఉలిహెదర్. షేక్ అమీర్. సయ్యద్ బాబు. షేక్ అఫీజుద్దీన్. సయ్యద్ భాష. మిగతా ముస్లిం సభ్యులు పాల్గొన్నారు

## ప్రజల తీర్పును శిరసా వహిస్తా

## కేదారి గీత



మహాదేవపూర్, డిసెంబర్ 19.మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల తీర్పును శిరసా వహిస్తానని మహా దేపూర్ టిఆర్ఎస్ అభ్యర్థిగా బలపరిచిన కేదార గీత శిరసా వహిస్తానని అన్నారు. మహాదేవపురం గ్రామ ప్రజానీకానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపుతూ, గడిచిన గ్రామపంచాయతీ ఎన్నికలలో నన్ను ఆదరించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలలో ప్రజాతీర్పును గౌరవిస్తున్నానని ఒక బిసి బిడ్డపై గెలుపు కోసం అగ్రకుల పాలకులు, ప్రత్యర్థులు పన్నిన కుట్రలు కుతంత్రాలను ప్రజలకు తెలియచేయ జేయ తలచుకున్నానని ఒక బహుజన ఆడ బిడ్డను ప్రజాస్వామ్య యుతంగా గెలువలేని అధికార పార్టీ అగ్ర నాయకుడు తన మంది మర్బాలం చేత చేయించిన కుట్రలను అమాయక మైన నా బహుజన జాతి బిడ్డలు పసికట్టలేక ఉచ్చులో పడిపోయారు. పార్టీ తరుపున ఒక అభ్యర్థిని, పక్క పార్టీ ఓట్లను చీల్చడానికి మరో అభ్యర్థిని నిలబెట్టి పన్నిన కుట్ర అభ్యర్థి భర్త విడుదల చేసిన వీడియోతో తేటతెల్లం అయిందని ఆమె పేర్కొన్నారు అధికార పార్టీ నాయకులు ఒక మహిళను నేరుగా ఎదురుకునే దమ్ము ధర్యం లేక కుట్ర రాజకీయాలకు పాల్పడినా నాకు అండగా నిలిచిన మహాదేవ్ పూర్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అగ్రకుల నాయకుల కుట్రలు కుతంత్రాలు ఎంతోకాలం సాగవని, పోరాట పటిమను నర నరాన పట్టించుకున్న నా బహుజన సమాజం చేతిలో మీకు మీ తొత్తులకు గుణపాఠం తప్పదని ఇక ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలియజేస్తు, ప్రజా తీర్పును శిరసా వహిస్తానని గీతా అన్నారు. నన్ను ఆదరించిన నాఓటరు దేవుళ్ళకు మరోసారి పాదాభి వందనాలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## అఖండ హరినామ సంకీర్తనకు గణపురం శ్రీరామ భజన మండలి



గణపురం రూరల్, డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించే అఖండ హరి నామ సంకీర్తనకు గణపురం శ్రీరామ భజన మండలి సభ్యుల బృందం శుక్రవారం తెల్లవారుజామున బయలుదేరి వెళ్లారు. వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించే అఖండ హరినామ సంకీర్తనలో రెండు రోజులపాటు భజన బృందం పాల్గొననున్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి శ్రీరామ భజన మండలి సభ్యుల బృందం అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొంటారు.

## ఉప సర్పంచ్ కి అయ్యప్ప స్వాముల సన్మానం



చిట్యాల, డిసెంబర్ 19 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఉప సర్పంచ్ గా ఎన్నికైన బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ను అయ్యప్ప భక్తులు సన్మానించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన సగృహంలో అయ్యప్ప భక్తులు వెళ్లి స్థానిక సంస్థల ఎన్నికలలో చిట్యాల గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గా ఎన్నికైన బుర్ర వెంకటేష్ గౌడ్ ని సీనియర్ గురు స్వామి గుండ సదానందం ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప స్వాములు తాటిపల్లి శ్రీనివాస్, చిలుకల తిరుపతి, ఉమేష్, గుండ మణికుమార్ పాల్గొన్నారు.


# తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

హనుమకొండ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: కెయూసి పోలీస్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీకి పాల్పడుతున్న నిందితుడిని కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు అరెస్టు చేసిన నిందితుడి నుండి పోలీసులు సూమారు ఐదు లక్షల విలువ గల 40 గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత వివరాలను వెల్లడిస్తూ ఆసిఫాబాద్ జిల్లా తాండుర్ మండలం, రేచిని గ్రామం, ప్రస్తుతం హనుమకొండ పరిధిలో నివాసం ఉంటున్న సబ్బాని రంజిత్ తాండూర్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుడి గా పనిచేస్తున్నట్లు తెలిపారు.వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తూ జల్సాలు చేయడంతో తనకు వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందు కోసం నిందితుడు 2020 సంవత్సరంలో మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడటంతో నిందితుడుని పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. జైలు నుండి విడుదలైన నిందితుడు తమ కుటుంబంతో కల్సి గత మూడు సంవత్సరాలు కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. ఈ నెల 12వ తారీఖున నిందితుడు నివాసం ఉంటున్న పరిసరాల్లో దంపతులు ఇంటికి తాళం వేసి సినిమాకి పోయినట్లుగా గుర్తించిన నిందితుడు. ఎవరికి అనుమానం రాకుండా నిందితుడు ఆ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని 40గ్రాముల బంగారు అభరణాలతో పాటు 40వేల రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్ చోరీ చేసి అక్కడి నుండి తప్పించుకొని పారిపోయినట్లు తెలిపారు. తమ ఇంటిలో





దొంగలు పడినట్లుగా గుర్తించిన బాధితులు తమ ఫిర్యాదులు మాత్రం ఇంటిలో 250 గ్రాముల బంగారు అభరణాలు చోరీ జరిగినట్లుగా ఫిర్యాదు ఇవ్వడంతో వేగంగా పోలీసులు క్రైమ్స్ అదనపు డిసపి బాలస్వామి అదేశాల మేరకు దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు. పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడి కదలికలపై నిఘా పెట్టినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలసి కెయూ జంక్షన్లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇదే ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకోని తనిఖీ చేయగా చోరీ చేసిన బంగారు గాజులు గుర్తించిన పోలీసులు నిందితుడుని విచారించగా తాను చోరీ చేసిన ఇంటిలో కేవలం నాలుగు బంగారు గాజులు, 40 వేల రూపాయల నగదు, ఒక సెల్ఫోన్ మాత్రమే చోరీ చేసినట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించినట్లు తెలిపారు. దీనితో బాధితుల ఇంటిలో కేవలం 40 గ్రాముల బంగారు అభరణాలు మాత్రమే చోరీ జరిగినట్లు గుర్తించిన పోలీసులు బాధితుల ఇంటిలో మరో మారు తనీఖీ చేయగా చోరీ అయింది అనుకున్న మిగితా బంగారు అభరణాలు బాధితుల ఇంటిలోనే లభ్యం కావడం జరిగిందన్నారు. చోరీ సంఘటన సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి మాట్లాడుతూ ఇకపై ఎవరైన బాధితులు చోరీ గురైన సొమ్ము ఎక్కువ మొత్తంలో చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవడం జరుగుతుందని డిసిపి తెలిపారు.
నిందితుడుని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన సిసిఎస్, కెయూసి ఇన్స్పెక్టర్లు




రాఘవేందర్, రవికుమార్, ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్స్పెక్టర్ దేవేందర్, కెయూసి ఎస్.ఐ శ్రీకాంత్, కిరణ్, ఏఏఓ సల్మాన్పాషా, హెడ్ కానిస్టేబుళ్లు మహేశ్వర్, జంపయ్య, కానిస్టేబుళ్లు మధుకర్, చంద్రశేఖర్ ,వంశీ,విశ్వేశ్వర్,ఐటీ కోర్ కానిస్టేబుళ్లు నగేష్, ప్రవీణ్ లను సెంట్రల్ జోన్ డిసిపి అభినందించారు.

# రిలయన్స్ స్మార్ట్ పై కేసు నమోదు

### ఎంఆర్పి కంటే ఎక్కువ ధరకు

### ఫేస్ క్రీం విక్రయించిన రిలయన్స్

వరంగల్ టౌన్, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోస్టాఫీసు ప్రాంతం లోగల రిలయన్స్ స్మార్ట్ పై కేసు నమోదు చేసినట్లు జిల్లా లీగల్ మెట్రలాజికల్ ఇన్స్పెక్టర్ మనోహర్ తెలిపారు. ఈ సందర్భం గా లీగల్ మెట్రలాజికల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ జడల శ్యామ్ వరంగల్ పరిధి లోగల పోస్టాఫీసు ప్రాంతం లో ఉన్న రిలయన్స్ స్మార్ట్ లో పాండ్స్ కు చెందిన మాయిశ్చరైజింగ్ క్రీం ను కొనుగోలు చేయగా, అట్టి ప్యాక్ పై ఎం ఆర్ పి రూ.131 అని ఉండగా కస్టమర్ నుండి రూ.141 వసూల్ చేసిన నేపథ్యం లో





కస్టమర్ డబ్బులు చెల్లించిన రసీదు తో తమకు ఫిర్యాదు చేశారని, ఈ నేపథ్యం లో తాము రిలయన్స్ స్మార్ట్ లో తనిఖీలు చేసి రిసీవ్ చేసుకున్న (రెండవ బిల్లు) రసీదు ను పరిశీలించి వాస్తవ నిర్ధారణ జరిపి ఎం ఆర్ పి ధర కంటే ఎక్కువ ధరకు అమ్మినట్లు స్పష్టమైన తరుణం లో లీగల్ మెట్రలజీ ప్యాకేజీ కమోడిటీ రూల్స్ ,2011 ప్రకారం రిలయన్స్ స్మార్ట్ పై కేసు నమోదు చేయడం జరిగిందని లీగల్ మెట్రలాజికల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## కాకతీయ యూనివర్సిటీ ప్రాజెక్టుల గడువు పెంచాలి

### కేంద్ర విద్యాశాఖ మంత్రి కి వినతి పత్రం

### అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలుసుకుని, వరంగల్లోని కాకతీయ యూనివర్సిటీలో అమలవుతున్న రిసెర్చ్ ఇన్నోవేషన్ ప్రాజెక్టుల గడువు పెంచాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో రుస 2.0 కింద మొత్తం 50 కోట్లు మంజూరు కాగా, ఇందులో 35 కోట్లు పరిశోధన ప్రాజెక్టులకు, 15 కోట్లు ఎంటర్ప్రెన్యూర్షిప్, ఉద్యోగ అవకాశాల పెంపు ఇన్నోవేషన్ హబ్ కోసం కేటాయించారని ఎంపీ కేంద్ర మంత్రికి వివరించారు. 2024 జూన్లోనే పరిపాలనా అనుమతులు లభించడంతో ప్రస్తుతం 5 రీసెర్చ్ సెంటర్లు, 37 వ్యక్తిగత పరిశోధన ప్రాజెక్టులు క్రియాశీలంగా కొనసాగుతున్నాయని, 75 మంది రీసెర్చ్ ఫెలోస్ నియమితులయ్యారని తెలిపారు. అలాగే 9.4 కోట్లతో సివిల్ పనులు, ఐసీటీ, ల్యాబ్ పరికరాల కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత మార్చి 31, 2026 గడువు ఈ విస్తృత పరిశోధన, మౌలిక వసతుల పనులు పూర్తయ్యేందుకు సరిపోదని, అందుకే గడువును మార్చి 31, 2027 వరకు పొడిగించాలని ఎంపీ డా. కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. గడువు పెంపుతో నిధుల సమర్థ వినియోగంతో పాటు పరిశోధన ఫలితాల సాధన విద్యార్థులు, పరిశోధకులకు దీర్ఘకాల ప్రయోజనాలు కలుగుతాయని ఎంపీ స్పష్టం చేశారు. గడువు పెంచకపోతే వరంగల్ యువత, పరిశోధకులు నష్టపోయే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. వరంగల్ను పరిశోధనలకు, నూతన ఆవిష్కరణల హబ్ గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని డా. కడియం కావ్య పేర్కొన్నారు.

# చిన్న వడ్డేపల్లి చెరువులో ఉచిత చేప పిల్లల ను వదిలిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ టౌన్, డిసెంబర్ 19 ,మేజర్ న్యూస్ సూర్య : మట్టేవాడ పరిధిలోని చిన్న వడ్డెపల్లి చెరువులో శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అటవీ, దేవాదాయ, ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు పాల్గొని 60 వేల చేప పిల్లలు మూడు



రకాలవి పంపిణీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ మట్టేవాడ పరిధిలోని చిన్న వడ్డేపల్లిలో ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్య కార్మికులకు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.చిన్న వడ్డేపల్లి



చెరువులో 80 నుంచి 100 మీల్లి మీటర్ల పరిమాణం గల చేపలను పంపిణీ చేయడం జరిగిందని, ఈ చేపలను ఎలాంటి ఖర్చు లేకుండా ప్రకృతి ప్రసాదించిన నాచు ను ఆహారంగా తీసుకుంటూ వాటి పరిమాణం పెరిగే కొద్ది మత్స్యకారులు మార్కెట్ ద్వారా అధిక లాభాలతో వారి జీవన ఉపాధి మెరుగు పరుచుకోవాలనే లక్ష్యంగా ఈ చేప పిల్లలను వొదలడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా వారి కుటుంబాలను ఆర్థిక భరోసా ఇస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి , ఆర్డీవో సుమ, ఫిషరీష్ ఏడి శ్రీపతి, తాసిల్దార్ శ్రీకాంత్, సంబంధిత కార్పొరేటర్, మచ్చ పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగులో నిర్దేశించిన ప్రగతిని సకాలంలో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ ఫామ్ విస్తరణ పథకంను జిల్లాలో సకాలంలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన 4250 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా పూర్తి చేయాలని సూచించారు.రైతులను గుర్తించి ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించడం తో పాటు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలపై అవగాహన కల్పించి సాగుకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రతి క్లస్టర్లో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి తమకు నిర్దేశించిన 35 ఎకరాల లక్ష్యాన్ని సాధించాలన్నారు.మండలాల వారిగా అవగాహన సదస్సులు నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగు లాభాలను రైతులకు వివరించి, సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రైతులకు మొబైల్ యాప్ ద్వారా యూరియా

సాగుదారులకు సకాలంలో ఎరువులు అందేలా చూడటం, ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రద్దీని తగ్గించడం కోసం తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 22 నుండి మొబైల్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ చేయాలని నిర్ణయించినదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.పట్టాదారు పాస్ బుక్ హోల్డర్లు తమ పట్టాదారు పాస్ బుక్ నంబర్తో నేరుగా లాగిన్ అవ్వవచ్చని, పట్టా లేని రైతులు ఆధార్ కార్డు ద్వారా రిజిస్టర్ అవ్వాలని, ఎరువులు తీసుకునేటప్పుడు ఆధార్ కార్డును తప్పనిసరిగా చూపించాలని, కౌలు






రైతులు భూ యజమాని యొక్క పట్టాదారు పాస్ బుక్ నంబర్ను నమోదు చేసి యజమాని మొబైల్ నంబర్కు వచ్చే ఓటిపి ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకున్న తరువాత తమ ఆధార్ నంబర్, పేరు, తండ్రి పేరు నమోదు చేయాలని తెలిపారు. తమ మొబైల్ నంబర్కు వచ్చే ఓటిపి ని వెరిఫై చేసిన తరువాత యూరియా బ్యాగ్స్ బుకింగ్ చేసుకోవాలన్నారు.సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు విడతల్లో తీసుకోవాలని 0-1 ఎకరం వరకు మొత్తం బస్తాలను 1 వాయిదాలో తీసుకోవాలని, 1-5 ఎకరాల వరకు ఎరువులను 2 వాయిదాల్లో తీసుకోవాలని, 5-20 ఎకరాలవరకు ఎరువులను 3 వాయిదాల్లో తీసుకోవాలని, 20 ఎకరాల కంటే ఎక్కువ ఉంటే 4 వాయిదాల్లో తీసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు రెకమెండ్ చేసిన ఎరువులు,కాగా,సాగు చేస్తున్న పంట విస్తీర్ణం ఆధారంగా మీకు గరిష్టంగా ఎన్ని బస్తాలు లభిస్తాయో యాప్ స్వయంగా లెక్కిస్తుందని పేర్కొన్నారు. ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలని, యాప్లో స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటలలోపు సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి ఎరువులు తీసుకోవాలని లేనిపక్షంలో ఆ బుకింగ్ రద్దవుతుందని తెలిపారు.యూరియా బుక్ చేసుకున్న రైతులు జిల్లా లో ఏ ఎరువులు దుకాణం లో ఐనా యూరియా బస్తాలు కొనుగోలు చేయ వచ్చునని ఆన్నారు. మండల , క్లస్టర్ స్థాయి వ్యవసాయ అధికారులకు యాప్ వినియోగంపై అవగాహన, శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస్ రావు , ఆయిల్ పామ్ కంపెనీ జనరల్ మేనేజర్ సతీష్ ,నారాయణ, వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై 22న ప్రయోగాత్మకంగా మాక్ ఎక్సర్ సైజ్

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య: ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈ నెల 22వ తేదీన వరంగల్ నగరంలోని చిన్నవడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని టీ.జీ.ఐ.సి.సి.సి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్.డీ.ఎం.ఎ మేజర్ సుధీర్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ హసనైన్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ ఇతర ఉన్నతాధికారూలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజ్ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీ.ఎస్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేశారు. విపత్తులు సంభవించిన సమయంలో సమర్థవంతంగా ఎదుర్కొనేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని కలెక్టర్ తెలిపారు. కాగా, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. గతంలో వరంగల్ నగరం భారీ వర్షాల వల్ల జలమయమైందని, వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విపత్తుల నిర్వహణ విషయంలో అప్రమత్తతను పెంపొందించేందుకు ఈ నెల 22న మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలని ఆదేశించిందని అన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమం అయినప్పటికీ పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ ఓ విజయలక్ష్మి, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, ఎస్ డి ఆర్ ఎఫ్,పశు సంవర్థక, పంచాయతీరాజ్, వైద్యారోగం, పోలీస్, మున్సిపల్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మొబైల్ యాప్ ద్వారానే యూరియా బుకింగ్

## జనగామ జిల్లాతో సహా తొమ్మిది జిల్లాల్లో తొలి విడతగా నేటి నుండి అమలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 19 ,మేజర్ న్యూస్:వ్యవసాయ రంగంలో పారదర్శకతను పెంచేందుకు మరియు ఎరువుల పంపిణీని క్రమబద్ధీకరించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రైతులు యూరియాను కేవలం మొబైల్ అప్లికేషన్ ద్వారానే బుక్ చేసుకోవాలని స్పష్టం చేసింది. మాన్యువల్ లేదా ఆఫ్లైన్ బుకింగ్లకు ఇకపై అనుమతి ఉండదు.తొలి విడతలో ఎంపిక చేసిన జిల్లాలు:మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది జిల్లాల్లో ఈ యాప్ సేవలను నేటి నుండి ప్రారంభించనున్నారు.జనగామ జిల్లాతో పాటు ఆదిలాబాద్,నిజామాబాద్, సంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ,మహబూబ్నగర్, వికారాబాద్, కరీంనగర్ జిల్లాలో ప్రారంభించనున్నారు. యూరియా పంపిణీలో అక్రమాలను అరికట్టడం, దుర్వినియోగాన్ని నివారించడం మరియు అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో ఎరువులు అందేలా చూడటమే ఈ డిజిటల్ విధానం యొక్క ప్రధాన లక్ష్యం. ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు యాప్ కు స్వీకారం చుట్టినట్లు అధికారులు తెలిపారు.

### సహాయం కోసం హెల్ప్లైన్ నంబర్...

యూరియా బుకింగ్ యాప్ వినియోగంలో రైతులకు ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైనా లేదా ఫిర్యాదులు ఉన్నా ల హెల్ప్లైన్ నంబర్ 8977745512 ఏర్పాటు చేశారు. రైతులందరూ ఈ మార్పును గమనించి, ప్రభుత్వం అందించిన మొబైల్ యాప్ ద్వారానే తమ యూరియా అవసరాలను తీర్చుకోవాలని అధికారులు సూచించారు.

# సర్పంచ్ ఎన్నికపై రీ కౌంటింగ్ జరిపించాలని బీఆర్ఎస్ ధర్నా



చిట్యాల, డిసెంబర్ 19 మేజర్ న్యూస్: ఈనెల 14న జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో రీకౌంటింగ్ లో అవకతవకలు జరిగినట్లు ఆరోపిస్తూ శుక్రవారం మండలంలోని అందుకుతండలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి దాసరి మమత తిరుపతి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అందుకుతండ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి 10 ఓట్లతో గెలుపొం దినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అదే రోజు తమ నిరసన తెలిపిన అధికారులు పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించారని దాసరి మమత వెల్లడించారు. ఎన్నికలలో విధులు నిర్వహించిన అధికారులు కాంగ్రెస్ అభ్యర్థికి అనుకూలంగా వ్యవహరించి తమ అభ్యర్థికి అన్యాయం చేశారని ఆరోపిస్తూ శుక్రవారం గ్రామంలో బీఆర్ఎస్ నేతలు ధర్నా చేపట్టారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ లో అవకతవకలను పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని రికౌంటింగ్ చేపట్టాలని ఓటమి చెందిన అభ్యర్థి దాసరి మమత అన్నారు. అధికారులు పట్టించుకోకపోతే తను హైకోర్టుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య మోహన్, సంగ రాజేందర్, బానోత్ రాజు నాయక్, సమ్మయ్య తిరుపతి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ప్రజల వద్దకే టీబీ డిజిటల్ నిర్ధారణ పరీక్షలు



### యంత్రాన్ని ప్రారంభించిన డీఎంహెచ్వో

ములుగు, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య : గ్రామాల్లో ప్రజల వద్దకే టీబీ డిజిటల్ నిర్ధారణ పరీక్షల యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చామని జిల్లా వైద్యాధికారి ఎన్.గోపాల్ రావు అన్నారు. శుక్రవారం ములుగులో టీబీ నిర్ధారణకు ఉపయోగపడే అల్ట్రా పోర్టబుల్ హ్యాండ్హెల్ మొబైల్ ఎక్స్రే యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడు తూ ఈ మొబైల్ ఎక్స్రే ద్వారా రోజుకు 60మందికి పరీక్షలు నిర్వహించవచ్చని, ఇండ్ల వద్దకే వెళ్లి పరీక్షలు చేసి నిర్ధారణ విషయం తెలుపనున్నట్లు పేర్కొన్నారు. టీబీ అనుమానితులను ఈ ఎక్స్రే ద్వారా పరీక్షించి నిర్ధారణ అయితే నిక్షయ్ పోర్టల్లో నమోదు చేసి నివారణ మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. టీబీపై గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెంచాలని, నియంత్రణలో సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ నియంత్రణాధికారి చంద్రకాంత్, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ బ్లెస్సీ, టీబీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమేష్, ల్యాబ్ టెక్నీషియన్లు చంద్రమౌళి, ఎస్టీఎస్ రాజు, పరుశురాం, ఎన్జీఓ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ ఎంపికలు



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 19,మేజర్ న్యూస్(సూర్య): ఈ నెల 21 ఆదివారం ఉదయం 10 గంటలకు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీవాణి గురుకులంలో సీనియర్ స్త్రీ, పురుషుల సెలెక్షన్స్ ఉంటాయని షూటింగ్ బాల్ జిల్లా అధ్యక్షుడు ఇనుగాల యుగేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్,పీడి సాంబన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడ సెలక్షన్ అయిన క్రీడాకారులు ఈ నెల 24,25,26 వరంగల్ జిల్లా అన్నారంలో జరిగే 44వ సీనియర్ షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వివరాల కోసం8328211430 ,9010255898 ,8179650006,9000623012, 810670 3282 నెంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



టేకుమట్ల డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన ఆరు ముళ్ళ రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి మృతుడి కుటుంబాన్ని సందర్శించి పార్థివ దేహం పై పూలమాలవేసి



ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట దుబ్యా ల మాజీ సర్పంచ్ బిళ్ళ కంటి ఉమేందర్రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం చేస్తూనే గ్రూప్ 3లో జాబ్ కొట్టిన యువకుడు

### - అభినందనలు తెలిపిన ఇంచర్ల వాసులు



ములుగు, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య : కష్టపడి చదివిన యువకుడికి ప్రతిఫలం దక్కింది. ములుగు మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన చిక్కుల అరుణ్ కుమార్ గ్రూప్ 3లో ఉద్యోగం సాధించాడు. గతంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన ఆయన కష్టపడి ఉన్నత కొలువులు సాధించాలని ప్రిపేర్ అయ్యాడు. గ్రూప్ ల4లో సైతం జాబ్ కొట్టాడు. ప్రస్తుతం ములుగు జిల్లా ట్రెజరీలో అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి, అకౌంట్స్ ఆఫీసర్ తోపాటు గ్రూప్ 3లో జాబ్ కొట్టడ పట్ల తల్లిదండ్రులతోపాటు గ్రామస్థులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అరుణ్ కుమార్ ఆదర్శకంగా నిలుస్తున్నాడని పేర్కొన్నారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# టిపిఎఫ్ రాష్ట్ర మహాసభలు
# విజయవంతం చేయండి



## టిపిఎఫ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్

మల్హర్, డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ ప్రజాఫ్రంట్ నాలుగవ రాష్ట్ర మహ సభలను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి అధ్యక్షులు పీక కిరణ్ శుక్రవారం పిలుపునిచ్చారు. కొయ్యూరు లోని కొమురం భీమ్ విగ్రహ వద్ద టిపిఎఫ్ నాలుగో రాష్ట్ర మహా సభల కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ప్రజాఫ్రంట్ క్రియాశీలకంగా పని చేసిందని 2010 అక్టోబర్ 9న ప్రజా యుద్ధ నౌక అమరుడు గద్దర్ నాయకత్వం లో ప్రజాఫ్రంట్ ఏర్పాటు జరిగి పార్లమెంటు లో తెలంగాణ బిల్లు పెట్టాలనే డిమాండ్ తో టిపిఎఫ్ పని చేసిందని ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించాలనే లక్ష్యంతో అనేక మంది కార్యకర్తలను రూపొందించనున్నట్లు తెలిపారు. గద్దర్, ఆకుల భూమయ్య, మద్దిలేటి నాయకత్వంలో పని చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో టిపిఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కేసిఆర్ అమలు చేసిన ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేయగా అప్పటి ప్రభుత్వం 2018 లో నిర్బంధాన్ని అమలు చేసి టిపిఎఫ్ నాయకులను జైలు పాలు చేసిందని అయినప్పటికీ ప్రజల్లో నిరంతరం ప్రజా సమస్యలపై పని చేస్తూనే నాలుగో మహాసభలను సిద్ధమయిందని ఈ మహసభలకు పెద్ద ఎత్తున మేధావులు, విద్యావంతులు, ఉద్యమ కారులు, ప్రజాస్వామికవాదులు సామాజిక కార్యకర్తలు, పౌర, కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి దుబాసి పార్వతి, తెలంగాణ అసంఘటిత కార్మిక సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఐతు బాపు, ఆదివాసి మహిళా నాయకురాలు గడ్డం సమ్మక్క, దళిత నాయకురాలు మేకల కళ,బిసి నాయకురాలు సెన్నవనేని నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల నూతన సర్పంచ్ కు సన్మానం



## మంచి మనుషులు టీం సభ్యుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

మల్హార్, డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన మేజర్ తాడిచెర్ల గ్రమ సర్పంచ్ గా బారీ మెజారీటితో ఎన్నికైన నూతన సర్పంచ్ బండి స్వామి ని తాడిచెర్ల మంచి మనుషుల టీం వాట్సప్ గ్రూప్ సభ్యులు శుక్రవారం తాడిచెర్ల హనుమాన్ జంక్షన్ లో ఘనంగా శాలువాతో సన్మానించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని 2500 పై చీలుకు ఓట్ల బారీ మెజారీటితో గెలిపించిన అన్ని వర్గాల ప్రజలంఅందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచి మనుషుల టీం సభ్యులు షేక్ చాంద్ పాష, కోట నవీన్, ఆకుల ఓదేలు, ఇనుముల రవి, బూడిద ప్రశాంత్,నరేశ్, శివమణి తదితరులు పాల్గొన్నారు.

# హసీనాభాను సన్మానించిన ముస్లిం హక్కుల పోరాట సమితి

మహాదేవపూర్, డిసెంబర్ 19మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మేధా గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన హసీనా బాలుడు ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి అమీన్ మరియు మహాదేవపూర్ మండల ఉపాధ్య క్షుడు అహమ్మద్ ఖాన్, ఎండి అజ్మత్. కార్యదర్శి అహ్మద్. ఘనంగా సమాచారం.





# వెంకటేశ్వర స్వామికి బుర్ర రమేష్ గౌడ్ దంపతుల పూజలు

భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: బుర్ర లాస్య గౌడ్ అమెరికాలో జరిగిన మారథాన్ రన్ లో పాల్గొన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా లాస్య తల్లిదండ్రులు భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ సునీత లు భూపాలపల్లి మంజూరు నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరగనున్న వైకుంఠ ఏకాదశి కార్యక్రమ నిర్వహణకు విరాళంగా రూ.5116-లను ఆలయ ధర్మకర్త గంద్ర జ్యోతి కి అందజేశారు.

# అడవులను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

## అటవీ సెక్షన్ అధికారి వేణుగోపాల్ రెడ్డి



గోవిందరావుపేట, డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: అడవులను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, మానవాళి మనుగడకు అడవులు దోహదం చేస్తాయని అటవీశాఖ సెక్షన్ అధికారి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన లక్నవరం వచ్చిన పర్యాటకులకు అవగాహన కల్పించేందుకు పసర అటవీ క్షేత్ర అధికారి మాధవి శీతల్ ఆధ్వర్యంలో సెక్షన్ అధికారితో పాటు అధికారులు బీట్ అధికారులు శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడవులకు నిప్పు పెట్టడం వల్ల కలిగే నష్టాలను, అనర్ధాలను పర్యటకులకు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు అర్జున్ రెడ్డి, దీప్ లాల్, మౌనిక పాల్గొన్నారు

# జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ బిజెపి ప్రయత్నం

## భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు




వెంకటాపురం నూగూరు డిసెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్ : జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ బిజెపి ప్రయత్నం చేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు ఖండించడం జరిగింది కార్మిక చట్టాలను మారుస్తూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పేరును తొలగిస్తూ శుక్రవారం పార్లమెంట్లో తీసుకున్న నిర్ణయం వారి ఇష్టానికి హద్దులు లేకుండా పోతుందని త ము కోరుకున్న ప్రకారం పెట్టుబడిదారులకు ధనికులకు లాభం చేకూర్చే విధంగా ఉందని ఈరోజు పార్లమెంట్లో చేసిన తీర్మానం వారి కనుస నలో ఏది అనుకుంటే అదే చేయాలని చూస్తున్నారని కూలీలకు కనీస వేతనం ఎంత అనేది తెలియజేస్తే బాగుంటుందని సక్రమమైన పద్ధతిలో చేయని యెడల కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే భవిష్యత్తు కార్మికులతో మీ యొక్క చర్యల్ని ఖండిస్తూ ఉద్యమాలకు వెనకాడబోమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# విద్యార్థులు బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలి




### జాతీయ స్థాయిలో ప్రదర్శనలు చేయాలి


### అదనపు కలెక్టర్ సంపత్ రావు

### మోడల్ స్కూల్ లో 53వ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన

ములుగు రూరల్, డిసెంబర్ 19 ( మేజర్ న్యూస్ సూర్య) : పేదరికం, గ్రామీణ నేపథ్యం, గిరిజన ప్రాంతం అనే పరిమితులు ప్రతిభకు అడ్డురావొద్దని, ఉన్నత లక్ష్యాలతో చదువుతూ విద్యార్థులు బాల శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో డీఈవో సిద్దార్థరెడ్డి పర్యవేక్షణలో బండారుపల్లి మోడల్ పాఠశాలలో 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్స్పైర్ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు చెందిన విద్యార్థులు తమ ప్రదర్శనలను జాతీయ స్థాయిలో ప్రదర్శించి ములుగుకు గుర్తుంపు తీసుకురావాలన్నారు. దేశంలో ఆవిష్కర్తలకు కొదువలేదని, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని ఎదగాలన్నారు. భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలంటే బాల శాస్త్రవేత్తలుగా నిరూపించుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వికసిత, ఆత్మనిర్భర భారత్ కోసం స్టెమ్ అనే అంశంతో సుస్థిర వ్యవసాయం, వ్యర్థాల నిర్వహణ, హరిత శక్తి, ఆధునిక సాంకేతికతలు, వినోదాత్మక గణితం, ఆరోగ్యం, జల సంరక్షణ వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ



కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, డీసీఈబీ కార్యదర్శి సూర్యనారాయణ, ఏసీజీఈ వినోద్ కుమార్, ఎంఈవోలు దివాకర్, జి.శ్రీనివాస్, కె.మల్లయ్య, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు రాజు, శ్యాంసుందర్ రెడ్డి, రజిత, శ్రీనివాస్ రెడ్డి, జాతీయ ఉత్తము ఉపాధ్యాయ వార్డు గ్రహీత డాక్టర్ కందాల రామయ్య, సముద్రాల శ్రీనివాసాచార్యులు, బాలాజీ రవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## చలి పంజా.. అనంత గజగజ

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో చల్లని గాలులు వీస్తున్నాయి. దీనికితోడు చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. ప్రజలను గజగజ వణికిస్తోంది. ఉదయం తొమ్మిది గంటలైన బయటకు రాలేని పరిస్థితి. పొగ మంచు కమ్మేస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే కూలీలు, రైతులు వణికిపోతున్నారు. చలి తీవ్రతతో పంటల ఎదుగుదలకు, తెగుళ్లు ఆశించి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు రావడంతో జలుబు, దగ్గు, ఆయాసం, ఊపిరితిత్తుల వంటి జబ్బులు పెరిగిపోతున్నాయి. ఆరోగ్య సమస్యలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది డిసెంబరులో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గాలిలో తేమశాతం పెరిగింది.

## 22న ములుగులో

## జిల్లా అథ్లెటిక్స్ ట్రయల్స్

ములుగు, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారుల ఎంపిక కోసం ఈ నెల 22న ములుగు పట్టణంలో అథ్లెటిక్స్ ట్రయల్స్ నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. 16, 18, 20 సంవత్సరాల లోపు బాలబాలికలతో పాటు పురుషులు, మహిళల విభాగాల్లో ట్రయల్స్ నిర్వహించి ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు పేర్కొన్నారు. ట్రయల్స్కు హాజరయ్యే క్రీడాకారులు ఆధార్ కార్డు లేదా జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

# మహిళల్లో సాధికారతను పెంపొందించుకోవాలి

పర్వతగిరీ (డిసెంబర్19) సూర్య న్యూస్ : మహిళలు సాధికారిత ను పెంపొందించుకొని జీవనోపాదులను మెరుగుపరచడం కొరకై ప్రోత్సాహకరమైనటువంటి రంగాలలో భాగస్వామిలై ఆర్థిక అభివృద్ధిని సాధించుకోవాలని బీ.సీ.ఐ ప్రాజెక్ట్ కో- ఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్ అన్నారు, పర్వతగిరి మండల కేంద్రంలోని మారి స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం పి.యు మేనేజర్ హిమా వర్షిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మహిళ సాధికారిత అంశంపై సమావేశం ఏర్పాటు .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అనుముల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవహారంలో, వ్యవసాయ రంగంలో ప్రాతినిత్యం వహిస్తూ అదనపు ఆదాయం సమకూర్చోవడం కొరకై బయో ఇన్పుట్ సెంటర్లో సేంద్రియ ఉత్పత్తులను తయారు చేసుకొని రసాయనిక ఎరువుల, పురుగు మందులను తగ్గించే దిశగా ప్రయత్నం కొనసాగించే





విధంగా తన క్షేత్రాలలో సేంద్రియ ఎరువులను వాడి బిసిఐ రైతులకు ఎరువులు వినియోగతను చాటి చెప్పాలని అన్నారు. అదేవిధంగా ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ.. అనునిత్యం వ్యవసాయ రంగంలో వ్యవసాయ రంగంలో అనునిత్యం వ్యవహరించేది కేవలం మహిళ పాత్ర గననీయమైనదని కావున వ్యవసాయ సాగులో వాడుతున్నటువంటి రసాయన ఎరువుల పురుగు మందుల వాడడం వల్ల భూమిలో ఉన్నటువంటి సారం పూర్తిస్థాయిగా నిస్సాహిత స్థితిలో మారి సరైనటువంటి దిగుబడు ను రాక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న సందర్భంగా ప్రజ్వల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఈ బయో ఇన్పుట్ సెంటర్లను ద్వారా తయారు చేసినటువంటి ఎరువులను వినియోగించుకొని వ్యవసాయ నూతన విధానాలను అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం.ఐ.ఎస్.ఆఫీసర్ అక్కల రమేష్ క్షేత్ర సిబ్బంది సుజాత, మౌనిక, ఉదయ్ ,స్కైలాబ్,వెంకన్న మరియు వివిధ గ్రామాల బయో ఇన్పుట్ సెంటర్ నిర్వాహకులు 60 మంది పాల్గొన్నారు.

# మేడారం జాతర అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు చేయాలి



### సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్



తాడ్వాయి డిసెంబర్ 19మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండంలోనే అత్యంత వైభవంగా గిరిజన ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ ఆచారలతో నిర్వహించబడే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్ కోరారు.శుక్రవారం న్యూఢిల్లీ లో అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డిని ఆయన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఆహ్వానించి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.మేడారం జాతరకు కేంద్రం నిధులు మంజూరు చేయాలని సురేందర్ కోరారు. జాతరకు వస్తామని కేంద్ర నిధులు కేటాయిస్తామని కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. మేడారంలో మ్యూజియమ్ అభివృద్ధి ,గిరిజన సాంస్కృతి పరిరక్షణ కు ప్రతేక కార్యాచరణతో భద్రాచలం నుండి మేడారం ,కాళేశ్వరం వరకు రోడ్డు అభివృద్ధికి సమ్మక్క సారక్క యూనివర్సిటీ కి నిధులు మంజూరు చేయనున్నామని, మేడారంలో కేంద్ర విద్యాలయం ఏర్పాటుకు ఐ టి డి ఏ లకు నిధులు మంజూరు తో పాటు టూరిజం హెరిటేజి అభివృద్ధి నిధులు మంజూరు చేయనున్నామని, కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు.మేడారం అభివృద్ధి పనులు పై బిజెపి జిల్లా అధ్యక్షులు జిల్లా నాయకులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం,జిల్లా ఉపాధ్యకులు భరతపురం నరేష్, మందాల లవన్ కుమార్,జిల్లా కార్యదర్శి ఆదివాసి రాష్ట్ర నాయకులు పోదెం రవీందర్,వనవాసి కళ్యాణ్ పరిషత్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు లెక్కలు సమర్పించాలి



పర్వతగిరి (డిసెంబర్ 19) సూర్య న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ 22-12-2025 (సోమవారం) రోజున ఎన్నికైన నూతన సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం కార్యక్రమం అన్ని గ్రామాల్లో నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయానికి సంబంధించిన పూర్తి లెక్కలను తప్పనిసరిగా 24-01-2026 లోగా సంబంధిత అధికారులకు సమర్పించాల్సిందిగా తెలియజేశారు. గడువు లోపు లెక్కలు సమర్పించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి నర్సరీ లో ఫ్రెష్ రైజింగ్ లో 3000 మొక్కలు పెంచాలని ఆదేశించారు. ఎంపీఓ శేషు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో 100 శాతం పన్ను వసూలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శేషు, ఏపీవో సుశీల్ కుమార్, హౌసింగ్ ఏఈ ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ బండి స్వామి ని సన్మానించిన వార్డు సభ్యురాలు

### నారమల్ల రాజేశ్వరి పోచయ్య



మల్హార్, డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ నూతన సర్పంచ్ గా బారీ మెజారీటితో ఎన్నికైన బండి స్వామి ని నూతనంగా ఎన్నికైన తాడిచెర్ల 14 వ వార్డు సభ్యురాలు నారమల్ల రాజేశ్వరి పోచయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ పై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. తాడిచర్ల గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ తో కలిసి పాటు పడుతానని పేర్కొన్నారు.

## గోదావరి ఇసుక తిన్నెల ప్రాంతంలో మిస్ అయిన బాలుడి



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం, నేలారిపేట గ్రామానికి చెందిన యన్నమల్ల జయరాజు చిన్న కుమారుడు అయిన యన్నమల్ల జయపాల్ వయస్సు: 17 సం,,లు, బీఎస్సీ ప్రథమ సంవత్సరం విద్యార్థి, గురువారం రాత్రి 10:30 గంటల సమయంలో తన స్నేహితులతో కలిసి దానవైపేట గ్రామ శివారులోని గోదావరి నది ఒడ్డుకు పార్టీ చేసుకోవడానికి వెళ్లి, అక్కడ అతను ఒక్కడే ఫోన్ మాట్లాడుకుంటూ ఇసుకలో గోదావరి వైపు నడుచుకుంటూ వెళ్ళి రాత్రి చీకటిలో దారి తెలియడం లేదని తన స్నేహితులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వాట్సాప్ లొకేషన్ పంపినప్పటికీ, ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు గ్రామస్థులు గోదావరి ఇసుక తిన్నెల ప్రాంతంలో వెతికినా ఫలితం లేకపోయిందని మిస్ అయిన బాలుడి తండ్రి జయరాజు ఇచ్చిన దరఖాస్తు మేరకు వెంకటాపురం మండలం ఎస్సై తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది.

## బాధితునికి ఆర్థిక సహాయం



మహాదేవపూర్, డిసెంబర్ 19.మేజర్ న్యూస్ సూర్య : బేగుళూర్ గ్రామానికి చెందిన పొట్లపల్లి రాజయ్య కొడుకు అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కటకం అశోక్ మంత్రి శ్రీధర్ బాబు, టి పిసి సి ప్రధాన కార్యదర్శి శీనుబాబు ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి 5000 రూపాయలు హాస్పిటల్ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

## - సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య




కేసముద్రం,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వీబీ-జీ రామ్ జీ 2025 పథకంగా మార్చడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మహాత్మా గాంధీ సెంటర్లో బిల్లు ప్రతులు దగ్ధం చేశారు. ఈ కార్య క్రమంలో సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగయ్య పాల్గొని మాట్లాడుతూ..కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి నిర్వీర్యం చేసే కుట్రను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని, మహాత్మా గాంధీ పేరుతో ఉన్న నరేగా పేరును వీబీ-జీ-రామ్-జీ గా మార్చడాన్ని తప్పు బట్టారు. ఇలా చేయడం అంటే గాంధీని అవమాన పర్చడమేనని,దాన్ని యధావిధిగా చట్ట రూపంలోనే ఉంచి నిధులను పెంచాలని, పేరును మార్చొద్దని డిమాండ్ చేశారు.ఆ చట్టం పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేస్తామని, బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీజేపీ నేతృత్వంలోని ఎన్డిఎ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిత్ భారత్ - రోజ్‌గార్,ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు-2025 (వీబీ-గ్రామ్‌జీ బిల్లు) ను తీసుకురావాలనే దుర్మార్గపు చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలని నాగయ్య పిలుపు నిచ్చారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి, దాని స్థానంలో జీ-రామ్-జీ అనే సంక్షిప్త నామాన్ని తీసుకురావడాన్ని వ్యతిరేకించారు.నరేగాను బలోపేతం చేయాలని, పనిదినాలను 200 రోజులకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు పరచనున్న మోసపూరిత బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఎంజీఎన్ఆర్ఈజీఏ అనేది వామపక్ష పార్టీల పోరాటాలు అప్పటి యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడితో వచ్చిందని ఆయన గుర్తుచేశారు. వ్యవసాయ పనులు లేనప్పుడు, కరువుల వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూలీలకు ఎంతో ఇతోధికంగా అండగా నిలిచిందని, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పెరగడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు.డిమాండ్‌ను తీర్చడానికి బడ్జెట్ కేటాయింపులను పెంచడం తప్పనిసరి అని అయితే కేంద్ర ప్రభుత్వం 90 శాతం ఉన్న తన వాటాను 60 శాతానికి కుదించడం అంటే చట్టాన్ని నిర్వీర్యం చేయ డమేనని విమర్శించారు.ఓవైపు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వనరులను దెబ్బతీస్తూ 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని కేంద్రం ముసాయిదా బిల్లులో పెట్టడం దుర్మార్గమన్నారు. పనిదినాలు పెంచుతామని కేంద్రం చెప్పిన దాంట్లో చిత్తశుద్ధి లేదన్నారు. కేంద్రం నిబంధనలతో కోట్లాది మంది తమ ఉపాధిని కోల్పోయే ప్రమాదం ఉందని నాగయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు , మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, నీరుటి జలంధర్, జల్లే జయరాజ్, మోడెం వెంకటేశ్వర్లు అల్పుగొండ సావిత్ర, సోమరపు ఎల్లయ్య, గుగులోతు కేశ్యా నాయక్ , తులసి ముగ్గ శేఖర్, వెంకన్న, పుట్ట ముత్తయ్య,శ్రీను, సారయ్య, జ్యోతి, పొన్నాల జ్యోతి, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ఆర్కెఎస్ టౌన్ అధ్యక్షులుగా కొల్లూరి రవి ఎన్నిక



బచ్చన్నపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య ) బచ్చన్నపేట మండల కేంద్రంలోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం టౌన్ అధ్యక్షులుగా కొల్లూరి రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఉపాధ్యక్షుల ఇరుగు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల నరేష్, సహాయ కార్యదర్శిగా అల్వాల్ రాజు, కోశాధికారిగా కుకూడాల పాండురంగం, ఆర్గనైజర్ గుడ్ల మనోహర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం కొల్లూరి రవి మాట్లాడుతూ నాకు ఇచ్చినటువంటి ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహించి కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల అభివృద్ధి కోసం పోరాడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, కెశయ్య, గంధ మల్ల కిష్టయ్య ,రాగిరి మురళి, కర్రేలక్ష్మీనారాయణ, సత్తయ్య, కర్రె రవికుమార్, అల్వాల నాగరాజ్, ఎద్దు వెంకటేశం, భావండ్లపల్లి బాలరాజ్, టేకులపల్లి సంపత్, గంధం వల్ల జంపయ్య, జంధ్యాల ఉపేందర్, దేవరకొండ వెంకటయ్య, రాగిచెటి కిషన్, కుక్కుడాల పుల్లయ్య, జనగాం జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు నాగయ్య తమ్ముడి మహేందర్, గంధ మల్ల కిష్టయ్య, బాలయ్య, లక్ష్మయ్య, సిద్ధులు, మల్లేష్, వణేష్, అనిల్, రమేష్, రామచంద్రం, రంగారెడ్డి, సిద్ధులు, ఎద్దు వెంకటేశం, మల్లయ్య, ఎల్.ఎన్.రెడ్డి, మధు రెడ్డి, నరసయ్య, పాల్గొన్నారు.

## యూరియా బస్తాలు కావాల్సిన రైతులు యాప్‌లో బుక్ చేసుకోవాలి

### - మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న



కేసముద్రం,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 20వ తేదీ నుండి పంటకు కావల్సిన యూరియా బస్తాలు తీసుకోవాలంటే తప్పని సరిగా ఫెర్టిలైసర్ (యూరియా) బుకింగ్ ఆప్ లో బుక్ చేసుకోవాలని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తెలిపారు. శుక్రవారం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న మాట్లాడుతూ..రైతులు పంట నమోదు (క్రాప్ బుకింగ్ )లో నమోదు చేసిన మొబైల్ నంబరు తో ఓ టీ పీ ద్వారా ఆప్ లో లాగిన్ కావాలని లాగిన్ అయిన తర్వాత తమ భూమి వివరాలు, పంటల వివరాలు (ఏ పంట, ఎన్ని ఎకరాలు విస్తీర్ణం) నమోదు చేయాలని తెలిపారు.పంట వివరాలు (ఏపంట, ఎన్ని ఎకరాలు) ఆధారంగా నిర్ణీత బస్తాల యూరియా సంఖ్య ను ఆప్ లో ముందుగా బుక్ చేసుకోవాలని,ఆప్ లో జిల్లా లోని అన్ని ఫెర్టిలైసర్ షాపులలో అందుబాటులో ఉన్న యూరియా బస్తాల సంఖ్య రైతు కి చూపిస్తుందని,దీంతో రైతు జిల్లాలోని తనకు అందు బాటులో ఉన్న ఏ షాపు లో అయిన యూరియా బస్తాలు బుక్ చేసుకోవ చ్చునని మండల వ్యవసాయ అధికారి వెంకన్న తెలిపారు.పై విధంగా ఆప్ లో బుక్ చేసుకున్న రైతులు మాత్రమే డీలర్లు లేదా సొసైటీ ల వద్ద యూరియా బస్తాలు తీసుకునే వీలు ఉంటుందని,పై విధంగా ఆప్ లో బుక్ చేసుకున్న రైతులు, బుక్ చేసుకున్న 24 గంటల సమయం లోపల బస్తాలు తీసు కోవాలని లేని యెడల మరల బుక్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ఒక దఫా యూరియా బస్తాలు తీసుకున్న రైతు రెండో దఫా బస్తాలు తీసుకోవడానికి కనీసం 15 రోజుల వ్యవధి తర్వాత మాత్రమే బుక్ చేసుకోవాలని,ఆప్ వినియోగంలో లేదా బస్తాల బుకింగ్ లో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే మీ సంబధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న తెలిపారు.

## డా.వెంకటేష్ చౌహాన్‌ను సన్మానించిన లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న నాయక్



జనగామ టౌన్ డిసెంబర్ 19మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గిరిజన ఉద్యమకారుడు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రోహిత్ వేముల న్యాయ పోరాట ఉద్యమంలో ప్రాణాలకు తెగించి జైలు జీవితం అనుభవించిన నాయకుడు డా.వెంకటేష్ చౌహాన్‌ను అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జాతీయ ఆదివాసి కోఆర్డినేటర్గ నియమించిన సందర్భంగా, లంబాడ హక్కుల పోరాట సమితి (%టావూూ%) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న నాయక్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.10 శాతం గిరిజన రిజర్వేషన్ సాధన కోసం, గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం స్థాపన కోసం ఢిల్లీ స్థాయి వరకు సాగించిన నిరంతర పోరాటాలకు గుర్తింపుగా ఈ జాతీయ బాధ్యత రావడం గిరిజన సమాజానికి గర్వకారణమని రామన్న నాయక్ పేర్కొన్నారు. డా. వెంకటేష్ చౌహాన్ జీవితం గిరిజన యువతకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా డా. వెంకటేష్ చౌహాన్ మాట్లాడుతూ, ఆదివాసీ హక్కుల కోసం మరింత బలంగా పోరాడుతూ, గిరిజన సమస్యలను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ రాజేష్ నాయక్ బాబు నాయక్ (స్వేరో), అరవింద్ కృష్ణ పాల్గొన్నారు.

## విధులకు వెళుతున్న సైనికులకు సన్మానం



కేసముద్రం,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నాగరాజు ప్రదీప్, గై ప్రశాంత్ లు భారత సైనిక దళంలో అగ్ని వీర్ కు ఎంపికై శిక్షణ పూర్తి చేసుకుని జనవరి 2న జమ్మూ కాశ్మీర్ లడక్ లో మొదటిసారిగా విధులు నిర్వర్తించడానికి వెళ్తున్న తరుణంలో శుక్రవారం కేసముద్రం లయన్స్ క్లబ్ క్లబ్ కోశాధికారి రాపోలు శ్రీనివాస్ అధ్యక్షతన వీరిద్దరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏర్పుల కుమారస్వామి మాట్లాడుతూ..గ్రామంలో యువకులు వీరిని ఆదర్శంగా తీసుకొని సన్మార్గంలో నడవాలని, నేటి యువత మత్తు పానీయాలకు,ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ లకు, డ్రగ్స్ కు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అందువల్ల గ్రామంలో మొదటగా దృష్టి యువతపైనే పెట్టి వీటన్నిటిని నిర్మూలించేం దుకు కృషి చేస్తానని, ఆర్మీలో చేరిన యువకులు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్,పాస్ట్ జెడ్ సి ఎర్నం శ్రీరాములు, ప్రెసిడెంట్ బోగోజు నాగేశ్వర చారి ,కరివేదుల కృష్ణారెడ్డి ,చింత కర్ణాకర్, పరాంకుశం శ్రీహరి ,రుద్ర శ్రీకాంత్,ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



గూడూరు డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని మట్టేవాడ ఆశ్రమ పాఠశాలలో సోమవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసం సారంగపాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ జిల్లా న్యాయవాది వాసం ఆనంద్ కుమార్ పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు రీడింగ్ మెటీరియల్ ఇవ్వటం జరుగుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందని ప్రతి ఒక విద్యార్థి స్టడీ మెటీరియల్ బాగా చదివి రాబోయే వార్షిక పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని, మారుమూల గ్రామంలో ఈ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల మీద ఉందని విద్య ద్వారానే సమాజ మార్పు జరుగుతుందని ప్రతి ఒక్కరు చదువుకొని తమ కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వాసం వీరస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు పేనక శ్యామల, శ్రీకాంత్, పూల్ సింగ్ , వెంకన్న, శ్రీరాములు, రవి , యూత్ సభ్యులు సోలం ప్రవీణ్, ఈసం మహేష్, ఎట్టి రాజు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవిలో పర్యావరణపరిరక్షణ, ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం






లింగాలఘణపురం డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో గురువారం పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి కిచెన్ గార్డెన్ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కూర గాయల విత్తనాలు నాటడం, మొక్కలకు నీరు పోయడం, తోట శుభ్రపరచడం వంటి పనులను పిల్లలు ఎంతో ఆసక్తితో చేశారు. ఈ కిచెన్ గార్డెన్ ద్వారా విద్యార్థుల్లో ప్రాక్టికల్ లెర్నింగ్, శ్రమ విలువ, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యత వంటి మంచి అలవాట్లు పెంపొందు తున్నాయి. ఉపాధ్యాయుల మార్గదర్శనంలో పిల్లలు స్వయంగా తోట పనుల్లో పాల్గొనడం చాలా ప్రశంసనీయం అనీ స్పెషన్ ఆఫీసర్ అన్నపూర్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## - నేడే 'యూరియా బుకింగ్ యాప్' ప్రారంభం
## - మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్



గూడూరు డిసెంబర్ 19 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని రైతులు యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియాను సులభంగా, పారదర్శకంగా, క్యూలైన్ల ఇబ్బందులు లేకుండా చేసేందుకు సమయానికి అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో నేటినుండి యూరియా బుకింగ్ యాప్ ప్రారంభి ంచనున్నారని ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడిందని యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్ బుక్ లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుంది. ఆ ఓటిపి ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడుతుంది. దీనివల్ల అవకత వకలకు అవకాశం ఉండదని రైతులు తమకు అందుబాటులో ఉన్న సమీప అధీకృత ఎరువుల డీలర్స్ ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసు కునే సౌకర్యం ఈ యాప్ లో ఉంది. బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలి, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకొని తీసుకోవచ్చు. భూమి విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుంది. ఈ యాప్ ద్వారా పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు, ఆర్వో ఎఫ్ ఆర్ పాస్ బుక్ కలిగిన రైతులు, పట్టా పాస్ బుక్ లేని రైతులు (సంబంధిత ఏ ఈ ఓ ను సంప్రదించడం ద్వారా), కౌలు రైతులు యూరి యాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడిందని రైతులు తమ పంట నమోదు కూడా ఇందులో పొందుపరుచుకొనే అవకాశం ఉందని, ఆ సమా చారం తదుపరి పంట కొనుగోలు చేసే సమయాన ఉపయోగ పడుతుంది కాబట్టి జాగ్రత్త గా నమోదు చేసుకోవాలని భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుంది. దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు, అక్రమ నిల్వలు మరియు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుందని. దయ చేసి రైతులు సహ కరించి ఈ యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్





కొత్తగూడ డిసెంబర్ 19 (మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తగూడ,గంగారాం, కోమాట్లాగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న వారికీ కొత్తగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కుటుంబ నియంత్రణ పక్షోత్సవాల సందరరేగా జిల్లా వైద్యాధికారి (డిఎంహెచ్ఓ) డా. భూక్య రవి రాథోడ్ ఆధ్వర్యంలో పురుషులకు కుటుంబ నియంత్రణ (ఎన్ఎస్వి) ఆపరేషన్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. భూక్య రవి రాథోడ్ పిఓఎంసిహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. సారంగఫాణి, డా. ప్రత్యూష, డా. జె. మురలీధర్, సి హెచ్ ఓ సంపత్ కుమార్, హెచ్ ఈ ఓ లోక్య నాయక్,స్టాఫ్ నర్సు ప్రీతి వెంకటేశ్, అఖిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

## - వైద్యాధికారి డాక్టర్ కవిత





దంతాలపల్లి,డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ కవిత ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్వో సుధీర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసస్ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. కార్యక్రమంలో సఆర్బిఎస్ కేపిఓ డాక్టర్ పవన్ కళ్యాణ్,డిప్యూటీ స్టాఫ్ సిహెచ్ఓ విద్యాసాగర్,వనకర్రెడ్డి,సంజీవరావు,లెప్రసీ డిపిఎమ్ఓ వనకర్ రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ సుజాత, మంగమ్మ,సిస్టర్స్ ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఎరువుల కోసం మొబైల్ బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి

## - మండల వ్యవసాయ అధికారి కే.రాజు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 19. బయ్యారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు యూరియా మొబైల్ బుకింగ్ యాప్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయ అధికారి కే.రాజు మాట్లాడుతూ రైతులకు యూరియాను సులభంగా, పారదర్శకంగా,క్యూలైన్ల ఇబ్బందులు లేకుండా చేసేందుకు రైతులకు సమయానికి యూరియ అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ నుంచి యూరియా మొబైల్ బుకింగ్ యాప్ ప్రారంభించనున్నదని బయ్యారం వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్ చేసుకునే సదుపాయం కల్పించబడిందన్నారు. యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్ బుక్ లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబడు తుంది. దీనివల్ల అవకతవకలకు తావుండదు. రైతులు తమకు అందు బాటులో ఉన్న సమీపంలో ఎరువుల డీలరును ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్ లో కల్పించారు. బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలి. ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకొని తీసుకోవచ్చు. భూ విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబ డుతుంది. ఈ యాప్ ద్వారా పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు,ఆర్ఓఎఫ్ఆర్ పాస్ బుక్ కలిగిన రైతులు,పట్టా పాస్ బుక్ లేని రైతులు సంబంధిత ఏఈఓ ను సంప్రదించడం ద్వారా, కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. రైతులు మీ యొక్క పంట నమోదు కూడా ఇందులో పొందుపరుచుకొనే అవకాశం ఉందని,ఆ యొక్క సమాచారం తదుపరి పంట కొనుగోలు చేసే సమయంలో ఉపయోగపడుతుంది కాబట్టి జాగ్రత్త గా నమోదు చేసుకోవాలన్నారు. భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుంది. దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు,అక్రమ నిల్వలు, దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతు ందన్నారు. మండల రైతులు సహకరించి ఈ యూరియా బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పెన్షనర్ల నిరాహారదీక్షను విజయవంతం చేయండి

## - రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ



కేసముద్రం,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24వ తేదీన మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు చేపట్టనున్న నిరాహార దీక్షను విజయవంతం చేయాలని రేవా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ కోరారు.శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విశ్రాంతి సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రేవా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ.. 2024 మార్చ్ 24 నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు నేటికి, 21 మాసాలు గడిచినా బకాయిలు రాకపోవడం వలన రాష్ట్ర పెన్షనర్ల జేఏసీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఒక్కరోజు నిరాహార దీక్ష నిర్వహిస్తున్నామని,నిరాహార దీక్ష విజయవంతం చేయాలని కోరారు.విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిల కోసం అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీ లకు,జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించామని, నిరసనలు, ధర్నాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం నుండి నేటి వరకు ఎలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నేటికీ 32 మంది ఉద్యోగులు మానసిక ఆందోళనతో,అనారోగ్యం తో వైద్య ఖర్చులు లేక, బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు కట్టలేక మనోవేదన చెంది ప్రాణాలు కోల్పోయారని, విశ్రాంత ఉద్యోగ,ఉపాధ్యాయుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలుగా భావించాలని, ప్రభుత్వం మొండివైఖరి పట్ల నిరసన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టిన నిరాహారదీక్షలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శి గుగులోత్ కిషన్ నాయక్ కోరారు.ఈ కార్యక్రమానికి ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా ప్రతినిధులు,విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు హాజరై మద్దతు ప్రకటిస్తున్నారని జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శి గుగులోత్ కిషన్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యోగేశ్వర్ రావు, చంద్రమౌళి, సుంకరి వెంకటేశ్వర్లు,డి.పద్మ,కోల దర్గయ్య, ఏసు రత్నం, పద్మావతి, ఉమాదేవి, మైసయ్య,విజయ కుమార్, బాణాల గోవర్ధన్, నిరంజన్ రెడ్డి, రమేష్ బాబు, శ్రీనివాస స్వామి, బిక్షం,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయాలపై కాంగ్రెస్ నాయకుల దాడులపై ఖండన

## –బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 19. భారతీయ జనతా పార్టీ కార్యాలయాలపై రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేస్తుండడం పట్ల భారతీయ జనతా పార్టీ బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.ఈ దాడులను ప్రజాస్వామ్య వాదులు అందరూ ఖండించాలని ఒక ప్రకటనలో కోరారు.ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరును గాంధీజీ కలలుగన్న రామ రాజ్యం కోసమే (వీబీజీ రాంజీ)బిల్లు పేరును మార్చడం జరిగిందని,ఈ పేరు మార్పుపై ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం సరికాదని అన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రం కుట్రలు

## –సూరం సుధాకర్ రెడ్డి



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 19. పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు భరోసాగా నిలిచిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఎన్నో పోరాటాలు, ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగిం చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ప్రజావ్యతిరేకమైనవని ఆయన అన్నారు.గాంధీ పేరు ఈ పథకానికి గౌరవం,గుర్తింపు అని,దాన్ని తొలగించాలనే ప్రయత్నాలు సహించబోవని స్పష్టం చేశారు.ఈ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే గాంధీ పేరు తొలగించే ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

## - ఎమ్మెల్యే మురళి నాయక్



కేసముద్రం,డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు విజయోత్సహంతో తమ తమ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎంకే కన్వెన్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచుల తో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ...ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు పరుస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజలు గుర్తించడంతో పాటు మిమ్ములను విశ్వసించి గెలిపించారని,అది గుర్తుపెట్టుకుని అందరిని కలుపుకొని పోతూ గ్రామాలను అన్ని విదాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్ది ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఎమ్మెల్యే మురళి నాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్, ఉప సర్పంచ్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చిదురాల వసంత రావు,ఓలం రమేష్, మహమ్మద్ ఆయూబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి,కాకి విజయ, నారాయణ రెడ్డి,వీరన్న మాజీ ఎంపీపీ భూక్య మల్సూర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపాక నాగరాజు,దామరకొండ ప్రవీణ్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్య క్షులు అల్లం గణేష్ యాదవ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ఖాన్,తోట వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ జడ్పీటీసీని మర్యాదపూర్వకంగా కలిసిన గుమ్మడివెల్లి సర్పంచ్





లింగాలఘనపురం డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) : హైదరాబాదులోని తన వ్యక్తిగత కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి నీ లింగాలఘణపురం మండలం గుమ్మడివెల్లి గ్రామంలో ఇటీవల జరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి ఆముదాల సుమలత రమేష్ మర్యాదపూర్వకంగా కలువగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకవెల్లి ప్రజాభిమానాన్ని సంపాదించాలని కితాబు ఇచ్చారు.వారితో పాటుగా కూకట్ల శ్రీనివాస్ ఉప సర్పంచ్, సంగీ కవిత వెంకటేష్ వార్డ్ మెంబర్స్ , గంపాల వెంకటమ్మ బుచ్చిరెడ్డి , బైరపాక రజిత రాజు , కటకం ఉదయ్ కుమార్, గువ్వల కిష్టయ్య , గువ్వల క్రాంతికుమార్ గ్రామ యూత్ ప్రెసిడెంట్, గువ్వల కళ్యాణ్ ఇంచార్జ్ , మేడ ప్రశాంత్ యువజన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకంగా మార్చడం

# కూలీల పొట్టలు కొట్టడమే



### - బిల్లు ప్రతుల్ని తగలబెట్టి నిరసన

మహబూబాబాద్ డిసెంబర్ 19మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధి హామీ చట్టాన్ని, పథకంగా మార్చడం కూలీల పొట్ట కొట్టడమేనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య,కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడ్డెల రాంమూర్తి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన స్కీం పథకాన్ని రద్దు చేయాలని వాటి ప్రతులు తగలబెట్టి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజీఏ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ అండ్ ఆ జీవిక మిషన్ (గ్రామీణ్) బిల్లు 2025 జిఆర్ఏఎం జి ద్వారా కూలీల పొట్టలు కొట్టాలని బిజెపి సర్కార్ యోచిస్తుందని అన్నారు.వామపక్షాల మద్దతుతో నాటి యూపీఏ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేసే హక్కు ఉద్దేశంతో (ఎంఎంఆర్ఈజీఏ) చట్టం సాధించబడిందన్నారు. బిజెపి 12 ఏళ్ల పాలనలో ఈ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు.అనేక చట్టాలను రద్దు చేస్తూ బిల్లుల రూపంలో తెస్తూ ,ఓవైపున కార్పొరేట్ శక్తులకు ఎర్ర తివాచి పరుస్తూ, మరోవైపు కార్మికుల వ్యవసాయ కూలీల పొట్టలు కొట్టే విధంగా ఇప్పటి రాజ్యాంగబద్ధంగా ఉన్నాం చట్టాలన్నీ తొలగిస్తుందన్నారు. ఆ క్రమంలోనే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేవలం గాంధీ పేరు మార్చడమే కాదని చట్టాన్ని పథకంగా మారుస్తున్నారని ఆరోపించారు.గతంలో పూర్తిగా నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తో నడిచే ఈ చట్టాన్ని ఇప్పుడు కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40శాతం బడ్జెట్ కేటాయించాలనే నిబంధన ఈ బిల్లులో ఉందన్నారు.దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర భారం పడుతుందన్నారు. పని గ్యారంటీ హామీతో కూడిన ఉపాధిని వందరోజుల పని దినాల నుండి 125 రోజులకు పెంచుతామన్న మాటలు నీటి మూటలుగా మారాయని అన్నారు.ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ కూలీలకు సరైన పద్ధతిలో పని కల్పించలేదన్నారు. కేవలం 30 నుంచి 50 దినాలు మాత్రమే కల్పించి చట్టాన్ని నీరు కార్చారని, బడ్జెట్ కేటాయింపులలో కోత విధించారని విమర్శించారు.ఆర్ఎస్ఎస్ బిజెపి సైద్ధాంతిక పునాది నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించాలని కుట్ర చేస్తుందన్నారు.నాడు స్వాతంత్ర ఉద్యమానికి ద్రోహం చేసిన విధంగానే నేడు బిజెపి విధానం ఉందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగిస్తూ 210 దినాలు కల్పిస్తూ కనీస వేతనం అమలు అయ్యేటట్లు చేయాలన్నారు.29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోట్లు తెచ్చిన విధంగా ప్రభుత్వం నేడు ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ పథకంగా మారుస్తుందన్నారు. ఈ విధానాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు.గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యాకాస, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య,తేలూరి వీరభద్రం,మచ్చ వెంకన్న ,పడిశాల కుమార్, చేపూరి గణేష్,తోకల వెంకన్న, ఎస్కే ఖాదర్ బాబా, పేరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు యూరియా బుకింగ్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- నేడే యూరియా బుకింగ్ యాప్ ప్రారంభం
- కొత్తగూడ మండల వ్యవసాయ అధికారి
- జక్కుల ఉదయ్ కుమార్



కొత్తగూడ డిసెంబర్ 19 (మేజర్ న్యూస్( సూర్య) మండలంలోని రైతులు యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియాను సులభంగా, పారద ర్శకంగా, క్యూలైన్ల ఇబ్బం దులు లేకుండా చేసేందుకు సమయానికి అంది ంచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేటి నుండి యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించనున్నారని ఈ యాప్ ద్వారా రైతులు స్వయంగా లేదా రైతు బదులుగా ఎవరైనా యూరియాను బుక్‌చేసుకునే సదుపాయం కల్పించ బడిందని యూరియా బుకింగ్ సమయంలో పట్టా పాస్ బుక్ లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుంది. ఆ ఓటిపి ఆధారంగా యూరియా బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయబ డుతుంది. దీనివల్ల అవకతవకలకు అవకాశం ఉండదనిరైతులు తమకు అందుబాటులో ఉన్న సమీప అధీకృత ఎరువుల డీలర్స్ ఎంపిక చేసుకుని యూరియా బుక్ చేసుకునే సౌకర్యం ఈ యాప్ లో ఉంది. బుక్ చేసుకున్న యూరియాను 24 గంటల లోపు తీసుకుని వెళ్లాలి, ఏదైనా కారణంతో తీసుకోకపోతే మళ్ళీ బుక్ చేసుకొని తీసుకోవచ్చు. భూమి విస్తీర్ణం ఆధారంగా రైతులకు యూరియా జారీ చేయబడుతుంది. ఈ యాప్ ద్వారా పట్టా పాస్ బుక్ కలిగిన రైతులు, ఆర్వోఎఫ్ఆర్‌పాస్ బుక్ కలిగిన రైతులు, పట్టా పాస్ బుక్ లేని రైతులు (సంబంధిత ఏఈఓ ను సంప్రదించడం ద్వారా), కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించ బడిందని రైతులు తమ పంట నమోదు కూడా ఇందులో పొందు పరుచుకొనే అవకాశం ఉందని, ఆ సమాచారం తదుపరి పంట కొనుగోలు చేసే సమయాన ఉపయోగపడుతుంది కాబట్టి జాగ్రత్త గా నమోదు చేసుకోవాలని భూమి విస్తీర్ణాన్ని అనుసరించి ప్రతి 15 రోజుల వ్యవధిలో విడతల వారీగా యూరియా బుకింగ్ చేసుకునే విధానం అమలులో ఉంటుంది. దీని వలన యూరియా సరఫరాలో అంతరాయం లేకుండా ఉండటంతో పాటు, అక్రమ నిల్వలు మరియు దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయబడుతుందని.రైతులు సహకరించి ఈ యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి

- కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమాన్ని విజయవంతం చేయాలి
- డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి

దంతాలపల్లి, డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): స్పర్శలేని మొద్దు బారినమచ్చలు ఉన్న వారిని మొదటి దశలో గుర్తించినట్లయితే వారికి అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చునని డిపిఎంఓ వనాకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు డిసెంబర్ 18 గురువారం నుండి 31 డిసెంబరు వరకు జరిగే కుష్టు వ్యాధి గుర్తింపు ఉద్యమంలో బాగంగా ఇంటింటి సర్వే చేపట్టడం జరుగుతుంది అని అన్నారు.కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్ తో కలిసి మండల పరిధిలోని గల వివిధ కాలనీలలో జరుగుతున్న సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు చేశారు.ప్రాథమిక దశలో తెలుపు రంగు మచ్చలు,ఎరుపు రంగు, గోదుమవర్ణము కలిగిన స్పర్శజ్ఞానం కోల్పోయిన మచ్చలు ఏర్పడతాయి. అట్టి మచ్చల పైన పాలిపోయిన, అలచెమటలు రాకపోవడం, రుమాలు రాలి పోవడం జరుగుతుందని తెలిపారు.ప్రాథమిక దశలో గుర్తిస్తే అంగ వైకల్యం రాకుండా కాపాడ వచ్చుని ఎవరికైన కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించిన వారికి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా బహుళ అవుషధ చికిత్స అందిస్తామని తెలిపారు. సిహెచ్వో కుసుమ విద్యాసాగర్ మాట్లాడుతూ ఇది అంటు వ్యాధి కాదు అనీ,వంశపారంపర్యంగా వచ్చే వ్యాది కాదు అని అన్నారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు





## పత్తిపాక గ్రామ ఉపసర్పంచ్‌గా తుడుం రాజు ఎన్నిక



శాయంపేట డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య):పత్తిపాక గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు ఏకగ్రీవంగా నాల్గవ వార్డు సభ్యుడు తుడుం రాజును ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు పోతుగంటి ప్రమీల, గజ్జి రాజు, గజ్జి రమేష్, అంకేశ్వరపు సాయిలక్ష్మి, కొడిమాల మహేందర్, తుడుం స్రవంతి పాల్గొన్నారు. ఉపసర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా తుడుం రాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఉపసర్పంచ్ బాధ్యతలు అప్పగించిన వార్డు సభ్యులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్‌తో సమన్వయంతో పనిచేస్తూ ప్రతి వార్డు సమస్యను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు.

# నర్సంపేట నియోజకవర్గంలో మార్పు మొదలైంది

## - నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





చెన్నారావుపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ అధికారంలో ఉండేది ఇంకా రెండు సంవత్సరాలు మాత్రమేనని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో నూతనంగా గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో సర్పంచ్ ఎన్నికలతో మార్పు మొదలైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మోసపు మాటలను ప్రజలు ఎవరూ నమ్మలేదన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న గ్రామాలు, తండాలలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంతో పాటు మేజర్ గ్రామపంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీని ఆదరించి విజయాన్ని అందించినందుకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో ఓడిపోయిన అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అమ్మ రాజేష్, , అనుముల కుమారస్వామి, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, బోడ మురళి నాయక్, సర్పంచులు కంది శ్వేత రెడ్డి, యాట సుధాకర్,బుర్ర సుదర్శన్ గౌడ్, , మెడబోయిన రజిత, బానోతు వినోద, ధారావత్ రమేష్, చిలపాక అనిత, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి యూరియా బుకింగ్ యాప్ అమలు

- రైతులు యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలి
- మండల వ్యవసాయ అధికారి బుర్ర మమత
- రైతులకు అసౌకర్యాన్ని నివారించడానికి అవుట్లెట్లు ఏర్పాటు
- ఎమ్మార్వో రవీందర్, ఎంపిడిఓ శివ శంకర్ రెడ్డి




లింగాలఘణపురం డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలంలో గురువారము రైతులకు అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి మమత హాజరై రైతులకు యాప్ లో రైతు చేయవలసిన ముఖ్యమైన అంశాల,వారి సందేహాల గురించి వివరించడం జరిగింది. మండల వ్యవసాయ ఆధికారి మమత మాట్లాడుతూ : రైతుకు ఇబ్బంది కాకుండా యూరియా దుకాణాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు, ఫోన్ నెంబర్ తప్పుగా ఉన్నవారు ఏఈఓ నీ సంప్రదించాలి ఆని తెలిపారు.ఎమ్మార్వో కార్యాలయంలో ఎరువుల బుకింగ్ యాప్ కు సంబంధించి ఎమ్మార్వో,మండల వ్యవసాయ అధికారి,మరియు ఎంపిడిఓ లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసారు. రైతులకు ఇబ్బందీ పడకుండా సందేహాలు ఏమన్నా ఉంటే తెలుసుకోడానికి ఎమ్మార్వో రవీందర్ , ఎంపిడిఓ శివ శంకర్ రెడ్డి,రైతులకు అసౌకర్యాన్ని నివారించడానికి తమ సిబ్బందిలో కొంతమందిని అవుట్లెట్లకు కూడా కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి



గూడూరు నవంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ కి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడ ఎర్ర యాకయ్య గుండెపోటుతో మరణించగా శుక్రవారం రోజున జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండీ రసూల్, టౌన్ ప్రెసిడెంట్ యాకయ్య బ్లాక్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, సీనియర్ నాయకులు పానుగంటి వీరస్వామి, రూపురెడ్డి వెంకటరెడ్డి, పొన్నం వెంకన్న, గోపగాని శ్రీనివాస్, బుర్ర జోగయ్య, రాస మల్ల రాములు, వాంకుడోత్ సోమన్న, టౌన్ యూత్ ప్రెసిడెంట్ వల్లపు నాగరాజు పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు ఎన్నిక



తరిగొప్పుల డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండలంలోని బొంత గట్టు నాగారంలో శుక్రవారం రోజున తాపీ మేస్త్రి సంఘం గ్రామ అధ్యక్షుడు నీ ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా కొమురయ్య ఉపాధ్యక్షుడిగా భూక్య దసురు కార్యదర్శిగా చల్లా రాకేష్ కోశాధికారిగా ఇరుమళ్ళ నరసయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మహేష్ యాదగిరి కనకయ్య బాబురాజు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి యూరియా బుకింగ్ కోసం యాప్ అమలు





తరిగొప్పుల డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల యూరియా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా బుకింగ్ కోసం యాప్ ను అమలు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు ఇట్టి కార్యక్రమన్నీ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రోజున రైతులకు అవగాహన కలిగించారు మండల వ్యవసాయ శాఖ అధికారి హాజరై యాప్ యొక్క ముఖ్యమైన అంశాలు సందేహాల గురించి రైతులకు వివరించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఫర్టిలైజర్ దుకాణాలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేస్తున్నట్లు వారూ తెలిపారు రైతుల ఫోన్ నెంబర్లు తప్పుగా ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మండలంలో ఏ ఒక్క రైతుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మార్వో మరియు ఎంపీడీవోలతోపాటు తమ సిబ్బందిని దుకాణాలకు కేటాయిస్తున్నట్లు వారు తెలిపారు.

# జనవరిలో జరిగే ఓసీల సింహ గర్జన విజయవంతం చేయాలి

## - తెలంగాణ రాష్ట్ర ఓసీ జేఏసీ అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి



ములుగు, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య, జనవరి నెలలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో జరిగే ఓసీల సింహగర్జన ను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఓసి జేఏసీ అధ్యక్షులు గోపి జయపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రం లోని రామాలయ ప్రాంగణం లో ములుగు రెడ్డి సంఘం జిల్ల అధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి అధ్యక్షతన ములుగు జిల్లా ఓసి అగ్రకుల సంఘ నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి రెడ్డి, వెలమ, కమ్మ, బ్రాహ్మణ, వైశ్య, మార్వాడి కుల నాయకులు హాజరైనారు. సమావేశానికి ముఖ్య అతిథి గా హాజరైన తెలంగాణ రాష్ట్ర ఓసి జేఏసీ అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, మాట్లాడుతూ ఓసి లు అందరూ ఐక్యంగా ఉండాలని, ఓసి ఉద్యమాల ద్వారానే మన హక్కులను కాపాడుకోగలుగుతామని, మన పోరాటాల ఫలితంగా సాధించుకున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. జాతీయ, రాష్ట్రస్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి ఆదాయ పరిమితి ఎనిమిది లక్షల నుండి పది లక్షల వరకు పెంచాలని, ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలనే సమస్యలపై జనవరి నెలలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానం హనుమకొండలో అగ్రకుల పేదల సదస్సు జరిపి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిద్దామని తెలిపారు. సమావేశానికి ఓసి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశానికి రెడ్డి, వెలమ, కమ్మ , వైశ్య , బ్రాహ్మణ సంఘ నాయకులు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు, కోశాధికారి నడిపెల్లి వెంకటేశ్వరరావు కొమరవెల్లి భూమిరెడ్డి రెడ్డి సంధ్య,బొబ్బ మధుసూదన్ రెడ్డి, కొండం రవీందర్ రెడ్డి వేల్పూరి సత్యనారాయణ రావు మాదారపు వెంగళ్ రావు ,గంగి శెట్టి శ్రీనివాస్ ,దొంతి రెడ్డి, వాసుదేవ రెడ్డి కుమార్ దొంతి రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాలవికాస సేవలు అభినందనీయం

## - ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్



దంతాలపల్లి, డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య):బాలవికాస స్వఛరేద సేవా సంస్థ సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్ లో అనాథ పిల్లల పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని పిల్లలచే కేక్ కట్ చేపించి ఘనంగా పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి వారి బాగోగులను చూస్తూ ప్రయోజకులను చేయుటకు చేస్తున్న సేవలు హేనలేనివన్నారు. ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బాలవికాస సంస్థ దాతల సహాయంతో అనాథ పిల్లలను,వృద్ధులను చేరదీసి వారి బాగోగులను చూడటంతో పాటు 6500 గ్రామాల్లో త్రాగునీరు,విద్య,వైద్యం,పారిశుధ్యం,సేంద్రియ వ్యవసాయం, వితంతు వివక్షత నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలను చేపట్టి గ్రామాల్లో మార్పు తీసుకరావటానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్,వివిధ గ్రామాల సర్పంచులు పొన్నోటి బాలాజీ, శ్రావణి - సురేష్,జెట్టి మహేశ్వరి - ఆజా చంద్రశేఖర్,అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి,కొత్త యాకయ్య,దొంత శారద,దారెల్లి రాధిక, దైవ సుమలత,జక్కుల ఉప్పలయ్య,జయరాజ్,మందుల రఘు, పోట్యానాయక్ ,యాకయ్య,వెంకన్న దాతలు ఎల్లు శ్రీనివాసరెడ్డి,కొత్త అంతయ్య మెడికేర్ హాస్పిటల్ యాజమాన్యం తూర్పాటి రాములు,పెద్దముప్పారం సర్పంచ్ భరత్ బాబు, సతీష్,రేణుక అశోక్ రెడ్డి,బాలవికాస కోఆర్డినేటర్ అమూల్య,దంతాలపల్లి సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య,శోభారాణి మార్గం శోభారాణి, ఎంసీ స్వరలత,గుగ్గిళ్ళ స్వరూపరాణి, చిలకమారి యాకలక్ష్మి,ఎల్లు రమ ఏకశిల స్కూల్ పిల్లలు,మహిళలు వికాస పిల్లలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరి సస్పెండ్

చెన్నారావుపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య :కాంగ్రెస్ పార్టీ నుండి ఒకరిని సస్పెండ్ చేసినట్లు తిమ్మరాయన్ పాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజ్ తెలిపారు. నాలుగో వార్డ్ మెంబర్ మంద నరేష్ స్థానిక సర్పంచ్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు. కాంగ్రెస్ గ్రామ కమిటీ నిర?యం మేరకు సస్పెండ్ చేసినట్టు తెలిపారు. ఇప్పటినుండి కాంగ్రెస్ పార్టీకి ఇతనికి ఎలాంటి సంబంధం లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ జెడ్పి బాల జోజీ, ఉపసర్పంచ్ రవి,నాగోతు జోజి, చిన్న జోజి, థామస్, ఎద్దనపెల్లి శోభ, జయరాజ్, దేవదానయ్య, చిన్న గోగయ్య, రఫెల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# మండల జిపిఓ అధ్యక్షునిగా సదానందం





నల్లబెల్లి డిసెంబరు 19 సూర్య మేజర్ న్యూస్. నల్లబెల్లి మండల గ్రామ పాలన అధికారుల సంఘం అధ్యక్షులుగా సదానందం గౌరవ అధ్యక్షులుగా రాగం సుదర్శన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో జిపిఓల అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొని ఎన్నికలను జరుపుకున్నారు ప్రధాన కార్యదర్శిగా బి నాగరాజు కార్యదర్శిగా కే క్రాంతి. బి ఐలేష్ ఉపాధ్యక్షులుగా దాసరి సారంగం కోశాధికారిగా కె రవికుమార్ కార్యవర్గ సభ్యులుగా ఎం గోవర్ధన్ ఎస్ రాకేష్ ఎస్ సందీప్ జి రాజేష్ కె శ్యామ్ సిహెచ్ ఆరోగ్యం ఎన్ ఉపేందర్ టి చిరంజీవి టి పైడయ్య అనంతరం నూతన కార్యవర్గం ను తాసిల్దార్ ముప్పు క ృష? గారిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందరరేగా ఆయన వారిని అభినందిస్తూ శాలువా బోకే తొ సన్మానించారు ఈ కార్యక్రమంలో జిపిఓలతో పాటు మండల గిర్దావర్ మాడ సంపత్ అదనపు గిర్ధావర్ చామంతి సీనియర్ సహాయకులు సలీం పాషా తోపాటు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# శివాలయంలో అన్న ప్రసాద వితరణ



నల్లబెల్లి, డిసెంబర్ 19, మేజర్ న్యూస్ సూర్య, నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం మార్గశిర మాసం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని దాతల సహకారంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. శివాలయంలోని వేకువజామునుండే దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణతో పాటు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భువనగిరి పట్టణ వాస్తవ్యులు మర్రి.పాండు -స్వప్న. దంపతుల సహకారంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టినట్లు దేవాలయ ధర్మకర్త తాటిపల్లి రవీందర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు పెండోట మురళీ మోహనా చారి. దేవాలయ కమిటీ సభ్యులు పురం బద్రీనాథ్. మార్త మార్కండేయ. పడాల మురళి. ముత్యాల కుమారస్వామి. మురికి మనోహర్ రావు.ఉప్పుల రాజేష్. మార్త.రాజేంద్రప్రసాద్. పురం సతీష్. మురికి అనుదీప్. స్థానిక భక్తులు పురం మౌనిక. నాగేల్లి లక్ష్మి. దేవిక. వైనాల సుస్మిత. వెలగందుల ధనలక్ష్మి. ఉప్పుల కావ్య. తదితరులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ధర్మకర్త రవీందర్ గుప్తా మాట్లాడుతూ. ప్రతి అమావాస్య రోజు మన రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో మధ్యాహ్నం వేల అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.

# రాజ్యాంగబద్ధంగా ప్రజలు ఎన్నుకోబడిన వ్యక్తిని నేను

## - ప్యాకేజీ బాబుల అసత్య మాటలు నమ్మవద్దు
## - తమ్మడపల్లి సర్పంచ్ బెజడి సిద్ధులు

బచ్చన్నపేట డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రభుత్వాధికారులు, ఎలక్షన్ ఏజెంట్స్, సర్పంచ్ అభ్యర్థుల అందరి సమక్షంలో జరిగిన పోలింగ్ లో అందరి ముందు ఓట్లు కౌంటింగ్ జరగా మూడు ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగిందని తమ్మడపల్లి సర్పంచ్ బెజడి సిద్ధులు అన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కొందరు ప్యాకేజీ బాబులు ఉన్నది లేనట్టుగా లేనిది ఉన్నట్టుగా స ృష్టించాలని ఆసత్య ప్రచారాలు స ృష్టిస్తున్నారని, ప్రజలు నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించడం జరిగిందని వారికి ఈ సందరరేగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఎలక్షన్ కౌంటింగ్లో ఓడిపోయిన అభ్యర్థి ఎలక్షన్ ఏజెంట్లు అధికారులు అందరూ ఉండగా కౌంటింగ్ జరగగా మూడు ఓట్ల మెజార్టీ రాగా, మళ్లీ వారు రికౌంటింగ్ కోరగా రీకౌంటింగ్ చేసి నన్ను విజేతగా ప్రకటించడం జరిగిందని, నేను ఏ అధికార పార్టీకి చెందిన వ్యక్తిని కాదని ప్రజలు ఎన్నుకోబడిన సర్పంచిని అని అన్నారు. నాతో తలబడి పోటీ చేసే దమ్ము లేక అమాయకులను ముందుకు నడిపి నీచ రాజకీయాలకు తెరలేపుతూ పూట గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో జరిగిన అరాచక పాలన కు ప్రజలు స్వస్తి పలికి నన్ను గెలిపించారని అన్నారు. ఓడిపోయిన అభ్యర్థికి ముఖం చూపించలేక గెలిచిన నాపై గవర్నమెంట్ ఉద్యోగస్తుల మీద లేనిపోని అభండాలు ఇస్తూ పబ్బం గడుపుకొని చిల్లర రాజకీయం చేస్తున్నారని ఈ విజయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఓడిపోయిన వ్యక్తి ఆగమైన పర్వాలేదు కానీ వాళ్ళ వాళ్లను వారు కాపాడుకోవడం కోసం వింత నాటకాలు ఆడుతున్నారని ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తూ లేనిపోని అబండాలు స ృష్టిస్తూ వాక్యాలు చేస్తున్నారని అట్టి వ్యాఖ్యలను తిప్పి కొడతామని హెచ్చరించారు. తమ్మడపల్లి ప్రజలకు నా వ్యక్తిత్వం అంత తెలుసుఅని, వారి ప్రేమానురాగాలకు ధన్యునిగా భావిస్తూ, గ్రామ అభివృద్ధికి ముందుకు వెళ్తానని, ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని, మరోసారి ఈ గ్రామంలో ఎలాంటి అరాచక పాలనకు తావు లేకుండా అరికడతానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని మాట ఇచ్చారు.



# కాలభైరవ దేవస్థానంలో అమావాస్య పర్వదినం అన్నప్రసాద కార్యక్రమం






జనగామ టౌన్ డిసెంబర్ 19మేజర్ న్యూస్ సూర్య : జనగామ పట్టణంలో సాయి నగర్ కాలనీ లో కాలభైరవ దేవస్థానంలో అమావాస్య పర్వదినం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి కూష్మాండ ద్వీప దర్శనం చేసుకుని భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ఆశీర్వాదం ఎల్లపుడు ఉండాలని మరియు ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నారు.

# వరంగల్ ఓసి సింహ గర్జన సభను జయప్రదం చేయండి

## - ఓసి రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు గోపూ జయపాల్ రెడ్డి
## - ఓసి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్
## - ఓసి జెఏసి రాష్ట్ర కోశాధికారి మడిపల్లి వెంకటేశ్వరరావు



ఆత్మకూరు డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఓసి సింహ గర్జన సభ జయప్రదం చేయాలని ఓసి రాష్ట్ర జేఏసీ పిలుపునిచ్చారు .ఆత్మకూరులో వరంగల్ ఓసి సింహ గర్జన మహా సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపూ జయపాల్ రెడ్డి ఓ సి జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్ ఓసి జేఏసీ రాష్ట్ర కోశాధికారి మడిపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఓసి ఈ డబ్ల్యూ ఎస్ ఆదాయ పరిమితిని ఎనిమిది లక్షల నుండి పది లక్షల వరకు పెంచాలి. ఓసి ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగి ఉండాలి. ఓసి ఈ డబ్ల్యూ ఎస్ బ్యాక్లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. ఓసి ఈడబ్ల్యూఎస్ విద్యా మరియు ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలి. ఓసి ఈడబ్ల్యూఎస్ వర్గాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి. అనే డిమాండ్లు సాధించుకో వడానికి ప్రతి ఓసి కుటుంబ సమేతంగా వరంగల్ లో తలపెట్టిన ఓసి సింహ గర్జన సభకు తరలివచ్చి ఓసి సింహ గర్జన సభను విజయవంతం చేయాలని ఓసి సింహ గర్జన పోస్టర్లు ఆవిష్కరిస్తూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల రెడ్డి సంఘం అధ్యక్షులు రేవూరి సంపత్ రెడ్డి, ఆత్మకూరు గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు వంగాల భగవాన్ రెడ్డి, మాజీ రెడ్డి సంఘం అధ్యక్షులు వంగాల బుచ్చిరెడ్డి, రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రేవూరి శ్యామ్ సుందర్ రెడ్డి ,రెడ్డి సంఘం ముఖ్య సలహాదారులు రేవూరి సుధాకర్ రెడ్డి, రేవూరి జైపాల్ రెడ్డి ,రేవూరి జయపాల్ రెడ్డి, ఆత్మకూరు రెడ్డి సంఘం కోశాధికారి మందల తిరుపతిరెడ్డి, క్యాషియర్ జిన్నా భూపాల్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు కటుకూరి సాంబరెడ్డి, రేవూరి గిరిధర్ రెడ్డి, రేవూరి రవీందర్ రెడ్డి ,మేకల లింగారెడ్డి పాల్గొన్నారు




# ఆత్మకూరులో జాతీయ వినియోగదారుల దినోత్సవం

## - వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలి
## - జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాకూర్




ఆత్మకూరు డిసెంబర్ 19, మేజర్ న్యూస్ (సూర్య): వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, విధుల గురించి అవగాహన కలిగి ఉండాలనిజిల్లావినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు రిటైర్డ్ ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వినియోగదారుల చైతన్య సదస్సు నిర్వహించారు. పై వినియోగదారుల హక్కులు పరిరక్షణ చట్టం పై విద్యార్థులకువ్రాత పరీక్ష నిర్వహించారు. అనంతరం మండల వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు సముద్రాల విజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రతన్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు చట్టాలు విధులు డిజిటల్ న్యాయవ్యవస్థ లో సత్వర న్యాయ పరిష్కారం, ప్రతిభావంతమైన నష్టపరిహారం పొందవచ్చునని విద్యార్థులకు వివరించారు అనంతరం విజిలెన్స్ కమిటీ సభ్యులు బండ కాళిదాసు మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి వ ృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ వినియోగదారుడే నని వినియోగదారునికి డబ్బు నాణ్యత రూపేనా అన్యాయం జరుగుతే చూస్తూ ఊరుకోకుండా ఉచితంగా న్యాయం పొందే వెసులుబాటు గూర్చి వివరించారు. వినియోదారుడికి అన్యాయం జరిగినప్పుడు 1800:425 00333,గాని 1067 నెంబర్, కి ఫోన్ చేసి ఫిర్యాదుకు సంబంధించిన సలహాలు సూచనలు పొందవచ్చునని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కవిత, మండల వినియోగదారుల సమాచార కేంద్రం ఉపాధ్యక్షులు పొగాకుల అనిల్ కళాశాల ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

## - మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్





లింగాలఘణపురం డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య) : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుంది అని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్ అన్నారు. గురువారం పార్టీ కార్యలయం లో మాట్లాడుతూ 2005 సంవత్సరంలో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. 2009లో దీని పేరు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంగా మార్చడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి ఇప్పటి వరకు అదే పేరుతో కొనసాగడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టం తీసుకవస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మహాత్మా గాంధీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని పేదలకు జీవనోపాధి భద్రత కల్పించి వలసలను తగ్గించడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు సంవత్సరంలో 100 రోజులు పని కల్పిస్తున్నారు. దీనివల్ల ఎంతో మంది ప్రజలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఆర్థికంగా కూడా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఈ పథకం ఉపయోగపడిందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోట్ల మంది ప్రజల ఉపాధి హామీ కార్డులు పొంది ఉన్నారని, గత 20 ఏళ్లుగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్ల కోట్లాదిమంది పల్లె ప్రజలు ఉపాధి పొందారని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం నిర?యం తీసుకుందని ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గా పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఈ పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తీసివేయటం ద్వారా గాంధీజీ ఆలోచనలు విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి కండ్లకు కట్టినట్టు కనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర?యాన్ని ఉపసంహరించుకోవాలని మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ డిమాండ్ చేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంను ప్రారంభించిన ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్







తరిగొప్పుల డిసెంబర్ 19 మేజర్ న్యూస్ సూర్య : దామేర దేవదానం కమలమ్మ జ్ఞాపకార్థంగా 11 వార్సికోత్సవ సందర్భంగా తరిగొప్పుల మండల కేంద్రంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో సికింద్రాబాద్ వారి గ్రేస్ కమ్యూనిటీ తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో డాక్టర్ దామెర సమాధానం, విక్టర్ జేమ్స్, డేవిడ్ సమక్షంలో ఉచిత కంటి వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తరిగొప్పుల గ్రామ ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్ హాజరై రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్ మాట్లాడుతూ శరీరంలో అన్ని అవయవాలలో కను చూపు ప్రధానమైనది, ఉచిత కంటి చూపు వైద్య పరీక్షలు నిర్వహించడం చాలా గొప్ప కార్యక్రమం అని గ్రామ ప్రజలు అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పరీక్షలు నిర్వహించుకున్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం ఉప సర్పంచ్ చిలివేరు మహేందర్,వార్డు సభ్యులు రాజేష్ , ప్రేమ్ కుమార్, టోనీ (విజయ్)లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి ప్రభాకర్, లుక, ప్రవీణ్, దేవదానం, మాజీ సర్పంచ్ ప్రభుదాస్, పౌలు, లుక , ఉదయ్ కుమార్, కరుణాకర్, విజయ్, దాసు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పండుగ కనుకయ్య, సిద్ది రాములు, కిరణ్, పోషయ్య, నేతుల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీని మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లుట్ల సర్పంచ్ నర్సింగ రామకృష్ణ





లింగాలఘనపురం డిసెంబర్ 19 మేజర్ న్యూస్ (సూర్య): హైదరాబాదులోని తన వ్యక్తిగత కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడి వంశీధర్ రెడ్డి నీ లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలో ఇటీవల జరిగిన మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి నర్సింగ రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలువగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లి ప్రజాభిమానాన్ని సంపాదించాలని కితాబు ఇచ్చారు.వారితో పాటు నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. వార్డ్ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# బాధితునికి ఆర్థిక సహాయం



మహాదేవపూర్, డిసెంబర్ 19.మేజర్ న్యూస్ సూర్య, బేగులూర్ గ్రామానికి చెందిన పొట్లపల్లి రాజయ్య కొడుకు అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కటకం అశోక్ మంత్రి శ్రీధర్ బాబు, టి పిసి సి ప్రధాన కార్యదర్శి శీనుబాబు ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి 5000 రూపాయలు హాస్పిటల్ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించినట్లు గ్రామస్తులు తెలిపారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్

## - రాజీతో సమస్యను పరిష్కరించుకోండి
## - సంగెం ఎస్సై వంశీకృష్ణ



సంగెం, డిసెంబర్ 19 (మేజర్ న్యూస్ సూర్య) ఈ నెల 21న జాతీయ మెగా లోక్ అదాలత్ జరగనుందని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సంగెం ఎస్సై వంశీకృష్ణ పేర్కొన్నారు. ఎస్సై మాట్లాడుతూ ఆదివారం రోజున జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసుల్లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ తదితర కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని మండలంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా తమ కేసులలో రాజీకావాలి అనుకున్నవారు పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగెం పోలీస్ సిబ్బంది శంకర్ కిషోర్ కిషన్ పాల్గొన్నారు.